PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 116 | 09 ఆదివారం ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## ప్రతిభావంతులకు
# పురస్కారాలు

- ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో బాబా బాగేశ్వర్ పేరును ప్రస్తావించిన ప్రధాని
- డిగ్రీలతో పాటు దేశం కోసం ఏదైనా చేయాలనే కలను మోసుకెళ్తున్నారన్న మోదీ
- 3,000 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీల ప్రదానం, ప్రతిభావంతులకు పురస్కారాలు
- ప్రతిభావంతులైన విద్యార్థినుల సంఖ్య పెరగాలంటూ సరదాగా వ్యాఖ్య



ప్రధాని నరేంద్ర మోదీ నేడు ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు బాబా బాగేశ్వర్ (ధీరేంద్ర కృష్ణ శాస్త్రి) పేరును ప్రస్తావించి సభలో నవ్వులు పూయించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, వారి మనసులోని ఆలోచనలను సరదాగా ఊహించి చెప్పారు."మీరంతా ఈ రోజు ఇక్కడ సమావేశమయ్యారు. కానీ, మీ మనసుల్లో ఎన్నో ఆలోచనలు మెదులుతూ ఉంటాయి. నేనేం బాబా బాగేశ్వర్‌ను కాదు, కానీ మీ మదిలో ఏముందో ఊహించగలను. కొందరు భవిష్యత్తు గురించి, మరికొందరు జీతాల గురించి, ఇంకొందరు కొత్త నగరంలో కొత్త జీవితం గురించి, మరికొందరు స్టార్టప్‌ల గురించి ఆలోచిస్తుండవచ్చు" అని మోదీ వ్యాఖ్యానించడంతో విద్యార్థులు, అధ్యాపకులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో 3,000 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. మిగతా 2 లో

## కూటమి ప్రభుత్వంపై షర్మిల ఫైర్

**ఏపీలో ఎల్‌నినో కారణంగా తీవ్ర వ్యవసాయ సంక్షోభం నెలకొందని షర్మిల ఆందోళన**

**ప్రభుత్వ ం పాలనను గాలికొదిలేసిందని, రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదని విమర్శ**


**రాష్ట్రంలో 69 శాతం వర్షపాతం లోటు ఏర్పడిందని, 50 లక్షల ఎకరాలు ప్రభావితమయ్యాయని వెల్లడి**

**రైతులకు నష్టపరిహారం, రుణాల రీషెడ్యూల్ సహా పలు డిమాండ్లు**

**వెంటనే స్పందించకుంటే రైతులు, ఇతర వర్గాలతో కలిసి సర్కారు వెన్ను విరుస్తామని హెచ్చరిక**



ఆంధ్రప్రదేశ్‌లో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వ్యవసాయ సంక్షోభం నెలకొందంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఆమె విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు తాండవిస్తుంటే, ప్రభుత్వం రైతులను గాలికొదిలేసి రాజకీయాలు, పొగడ్త సభల్లో మునిగి తేలుతోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, కింజరాపు అచ్చెన్నాయుడితో పాటు ప్రధాని నరేంద్ర మోదీని ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియా వేదికగా ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. మిగతా 2 లో



## శ్రీశైలానికి పోటెత్తిన వరద..

**నిండుకుండలా మారుతున్న జలాశయం**

**కృష్ణానది నుంచి శ్రీశైలానికి భారీగా వరద నీరు**

**875 అడుగులకు చేరువలో జలాశయం నీటిమట్టం**

ప్రస్తుత నీటి నిల్వ 162 టీఎంసీలు, పూర్తి సామర్థ్యానికి ప్తత్తిడుదలకృష్ణా నది ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో శ్రీశైలం జలాశయం నిండుకుండను తలపిస్తోంది. ప్రాజెక్టుకు వరద ప్రవాహం స్థిరంగా కొనసాగు తుండటంతో నీటి మట్టం వేగంగా పెరుగుతోంది.

మిగతా 2లో

## త్వరలో మెగా జాబ్ క్యాలెండర్ విడుదల

**మంత్రి నారాయణ కీలక ప్రకటన**

**వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఒక్క సీటు కూడా గెలవదన్న మంత్రి నారాయణ**


**త్వరలోనే మెగా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటన**

**వైసీపీ నేతలు సైకోల్లా ప్రవర్తిస్తున్నారని తీవ్ర విమర్శ**



16,000 టీచర్ పోస్టులు ఇచ్చినందుకా లోకేశ్ రాజీనామా చేయాల్సింది? అని ప్రశ్న

భోగాపురం ఎయిర్‌పోర్ట్ నుంచి దృష్టి మరల్చేందుకే వైసీపీ ధర్నాలని ఆరోపణరాష్ట్రంలో త్వరలోనే మెగా జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ ప్రకటించారు. ఇదే సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని, సున్నా స్థానాలకే పరిమితం కావాల్సి ఉంటుందని ఆయన జోస్యం చెప్పారు. శనివారం నెల్లూరులో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన సందర్భంగా మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.



# రాహుల్ గాంధీ ఫిట్‌నెస్ సీక్రెట్ ఇదే..

**రోజుకు గంట కేటాయిస్తూ ఏం చేస్తారంటే?**

**మార్షల్ ఆర్ట్స్, స్విమ్మింగ్, రన్నింగ్, యోగా చేస్తానని వెల్లడి**

**ఫిట్‌నెస్‌లో క్రమం తప్పకుండా చేయడమే కీలకమని వ్యాఖ్య**

**ఎంత బిజీగా ఉన్నా వ్యాయామానికి సమయం ఇస్తానని వెల్లడి**

**వ్యాయామంతో పాటు ఆహారం, జీవనశైలీ ముఖ్యమని సూచన**

క్రమం తప్పకుండా వ్యాయామం చేయడమే తన ఫిట్ నెస్ రహస్యమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఇటీవల నిర్వహించిన 'ఆస్క్ మీ ఎనీథింగ్' సెషన్‌లో ఓ నెటిజన్ తన ఫిట్‌నెస్ రొటీన్ గురించి అడగ్గా.. ఆయన తన వ్యాయామ అలవాట్లను వెల్లడించారు.తాను మార్షల్ ఆర్ట్స్, స్విమ్మింగ్, రన్నింగ్ చేస్తానని రాహుల్ తెలిపారు. ఇటీవల యోగాను కూడా తన వ్యాయామంలో భాగం చేసుకున్నట్లు చెప్పారు. ఇలా ఒకే రకమైన వర్కౌట్‌కు పరిమితం కాకుండా స్ట్రెంత్, ఏరోబిక్, కార్డియోపై దృష్టి పెడతానని వివరించారు. రోజుకు గంట.. తప్పనిసరి ఫిట్‌నెస్ కోసం రోజుకు గంట సమయం కేటాయిస్తానని రాహుల్ చెప్పారు. ఖాళీ సమయం దొరికినప్పుడు మాత్రమే వ్యాయామం చేయడం కాకుండా.. తన రోజువారీ జీవితంలోనే దానికి ప్రత్యేక స్థానం కల్పించానని తెలిపారు.

## చేసిన మంచిని చెప్పకపోతే,
# తప్పుడు ప్రచారమే నిజమనుకుంటారు

ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో 'గొడ్డలి పార్టీ' చేస్తున్న కుట్రలు, దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన హాజరై ప్రసంగించారు. కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకే ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు.


మిగతా 2లో...


**గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కేడర్‌కు చంద్రబాబు పిలుపు**

**ప్రభుత్వ పథకాలు, మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచన**

**డీఎస్సీపై ప్రతిపక్షం చేసిన దుష్ప్రచారాన్ని సమర్థంగాో**

**పార్టీలో క్రమశిక్షణ తప్పితే జీరో టాలరెన్స్ విధానం ఉంటుందని హెచ్చరిక**





## మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారు.. లోకేశ్ రాజీనామా చేయాలి: రోజా డిమాండ్

**డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలన్న రోజా**

**లంచాలు తీసుకుని అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపణ**

**ప్రధాని మోదీ స్పందించి చర్యలు తీసుకోవాలన్న రోజా**

ఏపీ డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియలో తీవ్ర అక్రమాలు జరిగాయని, దీనిపై తక్షణమే సీబీఐ విచారణకు ఆదేశించాలని మాజీ మంత్రి, వైసీపీ నేత రోజా డిమాండ్ చేశారు. వైసీపీ పిలుపు మేరకు నగరిలో చేపట్టిన మూడో రోజు రిలే నిరాహార దీక్షలో ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఈ అక్రమాలపై ఎందుమెరిట్ ఉన్న అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, లంచాలు దండుకుని అనర్హులకు కట్టబెట్టారని తీవ్రంగా ఆరోపించారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించే వరకు నిరసనలు ఆపేది లేదని, తిరుపతిలో త్వరలోనే భారీ నిరసన ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు.




## జోరుగా 'ఇంటింటికీ తెలుగుదేశం'..
# 13 రోజుల్లో 37 లక్షల ఇళ్లకు!

**విజయవంతంగా 13వ రోజుకు చేరిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం**

**13 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 37.21 లక్షల ఇళ్లను సందర్శించిన టీడీపీ శ్రేణులు**

**కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న నేతలు**

**'సూపర్ సిక్స్' హామీల అమలు తీరుపై ప్రజలకు అవగాహన**

**మంత్రులు, ఎమ్మెల్యేల నుంచి కార్యకర్తల వరకు ఉత్సాహంగా పాల్గొంటున్న నేతలు**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇంటింటికీ తెలుగుదేశం -- 2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం ప్రజాదరణతో విజయవంతంగా ముందుకు సాగుతోంది. మిగతా 2లో...

# 3,000 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీల ప్రదానం, ప్రతిభావంతులకు పురస్కారాలు

మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ నేడు ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు బాబా బాగేశ్వర్ (ధీరేంద్ర కృష్ణ శాస్త్రి) పేరును ప్రస్తావించి సభలో నవ్వులు పూయించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, వారి మనసులోని ఆలోచనలను సరదాగా ఊహించి చెప్పారు."మీరంతా ఈ రోజు ఇక్కడ సమావేశమయ్యారు. కానీ, మీ మనసుల్లో ఎన్నో ఆలోచనలు మెదులుతూ ఉంటాయి. నేనేం బాబా బాగేశ్వర్‌ను కాదు, కానీ మీ మదిలో ఏముందో ఊహించగలను. కొందరు భవిష్యత్తు గురించి, మరికొందరు జీతాల గురించి, ఇంకొందరు కొత్త నగరంలో కొత్త జీవితం గురించి, మరికొందరు స్టార్టప్‌ల గురించి ఆలోచిస్తుండవచ్చు" అని మోదీ వ్యాఖ్యానించడంతో విద్యార్థులు, అధ్యాపకులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో 3,000 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "ఈ రోజు మీ కుటుంబ సభ్యులు ఎంత గర్వపడుతున్నారో, నేను కూడా మీ గురించి అంతే గర్విస్తున్నాను. మీరు కేవలం డిగ్రీలు అందుకోవట్లేదు, దేశం కోసం ఏదైనా సాధించాలనే కలను ముందుకు తీసుకెళుతున్నారు" అని విద్యార్థులను అభినందించారు. ప్రతి ఒక్కరి మార్గం, కలలు వేర్వేరుగా ఉన్నప్పటికీ, ఐఐటీలో చేరిన మొదటి రోజు నుంచి ఈ స్నాతకోత్సవం వరకు సాగిన ప్రయాణం ప్రతి ఒక్కరిలో సంతృప్తిని నింపుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అకడమిక్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రెసిడెంట్స్ గోల్డ్ మెడల్, డైరెక్టర్స్ గోల్డ్ మెడల్ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలను ప్రధాని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన సరదాగా స్పందిస్తూ.. "ప్రతిభావంతులైన విద్యార్థుల్లో కొంతమంది ఆడపిల్లలు ఉంటే బాగుండేది. క్షమించాలి, కొందరు కాదు, చాలామంది ఉండాలి" అని వ్యాఖ్యానించడంతో సభలో మరోసారి నవ్వులు విరిశాయి.అనంతరం ఐఐటీ సోనిపట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన 'పరం ప్రజ్ఞ' అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హై-పెర్ఫార్మెన్స్ సూపర్ కంప్యూటింగ్ కేంద్రాన్ని ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సదుపాయం ఏఐ, డేటా సైన్స్, అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ రంగాల్లో ఐఐటీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. జీవితంలో వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు క్యాంపస్ జీవితం, స్నేహితులు, గురువులు ఎప్పటికీ గుర్తుండిపోతారని మోదీ విద్యార్థులకు సూచించారు.

# చేసిన మంచిని చెప్పకపోతే, తప్పుడు ప్రచారమే నిజమనుకుంటారు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి. అలా చేయకపోతే, తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే ప్రమాదం ఉంటుంది. అందుకే చిన్నపామునైనా పెద్ద కర్రతో కొట్టాలి. గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి" అని స్పష్టం చేశారు. ఇటీవల డీఎస్సీ పరీక్షల నిర్వహణలో గొడ్డలి పార్టీ దుష్ప్రచారం చేసేందుకు ప్రయత్నించిందని, అయితే దానికి ప్రభుత్వం గట్టిగా కౌంటర్లు ఇవ్వగలిగిందని గుర్తుచేశారు. "పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగలేదని మేము వాస్తవాలు చెప్పడం వల్లే.. గొడ్డలి పార్టీ మినహా కొన్ని ఇతర పార్టీలకు చెందిన నేతలు కూడా తప్పులు జరగలేదని బహిరంగంగా చెబుతున్నారు. ఇప్పుడు అదే డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన టీచర్లే గొడ్డలి పార్టీ తీరును తప్పుపడుతూ ఆందోళనలు చేపట్టారు" అని చంద్రబాబు వివరించారు.ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి వాస్తవాలు ప్రజల ముందు ఉంచితే, కుట్రలను వారే ఛేదిస్తారని అన్నారు. దీనికి కర్నూల్‌లో టీచర్లు గొడ్డలి పార్టీకి వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనే నిదర్శనమని తెలిపారు. మంచి పనులు చేస్తే ప్రజలు సహకరించి భాగస్వాములు అవుతారనడానికి భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవమే ఉదాహరణ అని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇటీవలే ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇచ్చానని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వ్యవస్థలను గాడిలో పెడుతూ సంక్షేమం-అభివృద్ధిని సమంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.పార్టీ క్రమశిక్షణపై మాట్లాడుతూ, సాధారణ కార్యకర్త నుంచి అగ్ర నాయకుడి వరకు అందరికీ పార్టీనే సుప్రీం అని చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యకర్తలను పట్టించుకోని వారిని, పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వెళ్లే వారి విషయంలో 'జీరో టాలరెన్స్' పాటిస్తామని హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తాను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నానని అన్నారు.

# అరుణాచల్‌పై చైనా కుట్రలకు చెక్

న్యూఢిల్లీ,ఆగస్ట్8(ప్రజా సీమ )

భారత్‌లోని అరుణాచల్ ప్రదేశ్‌లో పలు ప్రాంతాలను తమవిగా చెప్పుకునే చైనాకు భారత్ గట్టి కౌంటర్ ఇచ్చింది. ఆ రాష్ట్రంలోని నాలుగు మౌంటెయిన్ పాస్‌లు, ఒక సరస్సు సహా 27 కీలక ప్రాంతాలతో కూడిన సవివరమైన ప్రామాణిక మ్యాప్‌ను సర్వే ఆఫ్ ఇండియా విడుదల చేసింది. ఇరు దేశాల మధ్య సరిహద్దుకు సంబంధించి పూర్తి క్లారిటీతో ఈ మ్యాప్‌ను విడుదల చేసింది. అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపుల తరువాత ఈ మ్యాప్‌ను ఖరారు చేసినట్టు హోంశాఖ తెలిపింది. తాజా మ్యాప్‌తో ప్రజలకు మరింత అవగాహన పెరుగుతుందని సర్వే ఆఫ్ ఇండియా చెప్పింది. మ్యాప్‌లో తాజాగా చేర్చిన 27 ప్రాంతాల్లో సరిహద్దున ఉన్న మూడు ప్రాంతాలకు (సుబన్‌సిరి జిల్లా) వ్యూహాత్మక ప్రాధాన్యం ఉంది. అదే జిల్లాలోని నాలుగు మౌంటెయిన్ పాస్‌లను కూడా మ్యాప్‌లో చూపించారు. ఈ ప్రాంతాలన్నీ మిలిటరీ మ్యాపుల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్నప్పటికీ సర్వే ఆఫ్ ఇండియా మ్యాపులో వీటిని స్పష్టంగా చూపించడమంటే చైనాకు గట్టి కౌంటర్ ఇచ్చినట్టేనని సంబంధిత వర్గాలు తెలిపాయి. మ్యాపులో చూపించిన పలు ప్రాంతాల్లో చైనా, భారత్ దళాల మధ్య ఘర్షణలు జరిగాయి. అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్ అని పిలిచే చైనా ఆ రాష్ట్రంలోని 23 ప్రాంతాలకు కొత్త పేర్లను ఖరారు చేస్తూ ఒక ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ చర్యలతో క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పులు ఉండవని చైనాకు భారత్ అప్పట్లోనే గట్టి కౌంటర్ ఇచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో భాగంగానే ఉంటుందని స్పష్టం చేసింది. చైనా, భారత్‌ల మధ్య సరిహద్దు రేఖ మెక్‌మెహన్ లైన్ టిబెట్, అరుణాచల్ ప్రదేశ్‌ను వేరు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అరుణాచల్ ప్రదేశ్‌లో 27 ప్రదేశాలకు భారత్ కొత్త పేర్లను పెట్టింది. కొన్ని ప్రదేశాలకు చైనా పేర్లు పెడుతున్న నేపథ్యంలో.. దానికి కౌంటర్‌గా ఇండియా కూడా కొత్త పేర్లను ఖరారు చేసింది. భారతీయ మ్యాప్‌లో సుమారు 27 ప్రదేశాలను గుర్తించి .. వాటికి ఇండియా కొత్త పేర్లను పెట్టింది. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లో ఆ ప్రదేశాలను గుర్తించారు. స్థానికులు గుర్తుపట్టే రీతిలో ఆ పేర్లను పెట్టినట్లు ప్రకటనలో తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రదేశాలకు చైనా పేర్లు పెట్టడాన్ని భారత్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. వాస్తవాధీన రేఖ వెంట ఉన్న లాంగ్ జూ ప్రాంతం కూడా కొత్తగా పేరు పెట్టిన ప్రదేశంలో ఉన్నది. ఇక్కడే 1959లో ఇండియా, చైనా మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ ప్రాంతంలోకి చైనా దళాలు ఎంటర్ అయ్యాయి. లాంగ్ జూ సమీపంలో ఉన్న మాజా అనే గ్రామాన్ని కూడా కొత్త మ్యాప్‌లో మార్క్ చేశారు. ఇది అప్పర్ సుబన్‌సిరి జిల్లాలో ఉన్నది. పర్వత ప్రాంతాలైన జో లా, రిజా లా, పుకుర్ లాతో పాటు బిసా గ్రామం కూడా కొత్త లిస్టులో ఉన్నది. హై ఆల్టిట్యూడ్ పాసేజ్‌లో థాగ్ లా ఉన్నది. 1962లో ఇదే ప్రాంతంలో భారత్, చైనా మధ్య ఘర్షణ జరిగింది. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని కూడా అధికారికంగా మ్యాప్‌లో గుర్తించారు. చాంగ్‌లాంగ్ జిల్లాలో ఉన్న జైరాంపూర్‌ను కూడా లిస్టులో పెట్టారు. సాంబో సరోవర్, బారా కుందన్, చోటా కుందన్, దాన్ బారి, ప్రీత్‌నగర్, తెరిత్నగర్, రామ్‌నగర్, జశ్వంత్ ఘర్, సాగర్, పద్మ, జ్యోతినగర్, బైసాకి ప్రాంతాలు కొత్త లిస్టులో ఉన్నాయి. షేర్ ఏ తప్పా స్మారకం, చోటా రూపక్, బారా రూపక్, శివాజీ నగర్, సున్పురా, కమలాంగ్ నగర్, కమలాంగ్ సాంక్చరీ, బుద్ధామందిర్ కూడా జాబితాలో ఉన్నాయి. అరుణాచల్ ప్రదేశాన్ని .. జాంగ్‌నాన్ అని చైనా పిలుస్తున్నది.

# వైసీపీవి దిగజారుడు రాజకీయాలు

పదేళ్ల పాటు అభ్యర్థులు కష్టపడి కోచింగ్ తీసుకుని ఉద్యోగాలు సాధిస్తే, వైసీపీ మాత్రం స్వార్థ ప్రయోజనాల కోసం నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకుంటోందని నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా డీఎస్సీ వేస్తానని హామీ ఇచ్చిన జగన్ మాట తప్పడమే కాకుండా... తన ఐదేళ్ల పాలనలో ఎందుకు ఉద్యోగాలు భర్తీ చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న జగన్ వెంటనే వైసీపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని అన్నారు. చరిత్రలో 2 లక్షలకు పైగా టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని పేర్కొన్నారు.

## మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారు..

# లోకేశ్ రాజీనామా చేయాలి:

ఈ ఘటనలపై మంత్రి నారా లోకేశుతంగా నిరసన తెలుపుతున్న తమ దీక్షా శిబిరాలపై కోడిగుడ్లతో దాడులు చేస్తూ భ తిరుపతి, చిత్తూరు జిల్లాల వైసీపీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించే వరకు నిరసనలు ఆపేది లేదని, తిరుపతిలో త్వరలోనే భారీ నిరసన ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు.

# హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాలు

ఇటీవల హైడ్రా విడుదల చేసిన 150 డ్రైవర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన రిక్రూట్‌మెంట్ పక్రియ తీవ్ర గందరగోళానికి దారి తీసింది. డ్రైవర్ పోస్టల కోసం రాష్ట్రంలోని నలుమూల నుంచి వేలాది మంది నిరుద్యోగ యువత శనివారం తెల్లవారుజామున 4 గంటల నుంచే భారీగా సరూర్‌నగర్ స్టేడియానికి చేరుకున్నారు. కేవలం 150 పోస్టులు ఉండగా.. ఊహించిన రీతిలో వేలాది మంది పోటెత్తడంతో స్టేడియం మొత్తం నిరుద్యోగులతో కిక్కిరిసిపోయింది. ఈ క్రమంలో కొంత ఉద్రిక్తత, తోపులాట చోటుచేసుకుంది. గంటల తరబడి లైన్లలో వేచి ఉన్నప్పటికీ అధికారుల వైపు నుంచి సరైన ఏర్పాట్లు లేకపోవడంతో నిరుద్యోగులు అసహనం వ్యక్తం చేశారు. కనీసం తాగడానికి మంచి నీరు కూడా ఏర్పాటు చేయకపోవడంతో లైన్లలో వేచి ఉన్న యువత.. నిర్వాహకుల తీరుపై ఆందోళనకు దిగారు. ఉద్యోగం కోసం జిల్లాలు దాటి వస్తే అధికారులు నిర్లక్ష్యంగా ప్రవర్తించారంటూ నిరుద్యోగులు వాపోతున్నారు. వెంటనే స్థానిక పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం అభ్యర్థులకు టోకెన్ ఇచ్చి వెనక్కి పంపిస్తున్నట్లు తెలుస్తోంది. టోకెన్‌లో చెప్పిన టైమ్ ప్రకారం అక్కడకు వచ్చి ఈవెంట్స్‌లో పాల్గొనాలని నిర్వాహకులు చెబుతున్నారు.

# మోదీతో సుఖ్‌బీర్ బాదల్ భేటీ..

నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియకు బాదల్ మద్దతు ప్రకటించారు. దీంతో, పంజాబ్‌లో బీజేపీ - అకాలీదళ్ మధ్య మళ్లీ పొత్తు పొడుస్తోందనే చర్చలు ఊపందుకున్నాయి. ప్రధానితో జరిగిన భేటీ సానుకూలంగా జరిగిందని, పంజాబ్ అభివృద్ధి, రైతుల ప్రయోజనాలే ధ్యేయంగా కూటమి పునరుద్ధరణ దిశగా అడుగులు పడుతున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి.గతంలో సాగు చట్టాల వివాదంతో ఎన్డీయే నుంచి బయటకు వచ్చిన అకాలీదళ్, ప్రస్తుతం పంజాబ్‌లో మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో మళ్లీ కమలం పార్టీతో జతకట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ స్థానాల పునర్విభజనపై కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలకు మద్దతు పలకడం కూడా ఈ పొత్తు సంకేతాలలో భాగమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ భేటీ పంజాబ్ రాజకీయాల్లో కొత్త మైత్రికి దారితీస్తుందనే చర్చలు జోరందుకున్నాయి.

# ఏపీపై ఎల్‌నినో పంజా.. కూటమి ప్రభుత్వంపై షర్మిల ఫైర్

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను షర్మిల గణాంకాలతో సహా వివరించారు. జూలై చివరి నాటికి రాష్ట్రవ్యాప్తంగా సాధారణంతో పోలిస్తే 69 శాతం వర్షపాతం లోటు నమోదైందని తెలిపారు. జూన్ 1 నుంచి జూలై మధ్య వరకు 166.76 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా, కేవలం 86.51 మి.మీ. మాత్రమే నమోదైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే మూడు నెలల్లో సైతం 40 శాతం లోటు వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని, దీని ప్రభావం ప్రత్యక్షంగా 50 లక్షల ఎకరాలపై పడిందని అన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో కరవు ఛాయలు అలుముకున్నాయని, ఎటు చూసినా బీడు భూములే కనిపిస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు.ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని షర్మిల ఆరోపించారు. "పాలనను గాలికొదిలేసి, కులమత కొట్లాటల్లో, కేసుల్లో, మోదీ పొగడ్త సభల్లో మీరు, మీ ఎమ్మెల్యేలు, ఎంపీలు బిజీగా ఉన్నారు. అటు వైసీపీ, ఇటు కూటమి రెండూ ఒకటే. వీరికి రాష్ట్రం, ప్రజల బాగోగులు పట్టవు" అని ఆమె వ్యాఖ్యానించారు. ఆరేడు నెలలుగా ఎల్‌నినో ముప్పు పొంచి ఉందని ప్రపంచవ్యాప్తంగా హెచ్చరికలు వస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం కనీస కంటింజెన్సీ ప్రణాళికలు కూడా సిద్ధం చేయలేదని దుయ్యబట్టారు. జిల్లాల వారీగా సమీక్షలు, రైతులకు మార్గదర్శకాలు, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేవలం క్వాంటం, డేటా సెంటర్లంటూ కబుర్లు చెబుతూ కాలం గడుపుతున్నారని, మిమ్మల్ని నమ్ముకున్న లక్షలాది రైతుల బతుకులు బుగ్గిపాలవుతున్నాయని మండిపడ్డారు.ఈ నేపథ్యంలో, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏపీ కాంగ్రెస్ తరఫున పలు డిమాండ్లను ఆమె ప్రభుత్వం ముందు ఉంచారు.కాంగ్రెస్ పార్టీ డిమాండ్లు: 1. ఎండిపోయిన పంటలకు ఎకరాకు తగిన నష్టపరిహారం చెల్లించాలి. 2. తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ఉచితంగా లేదా సబ్సిడీపై అందించాలి. 3. రిజర్వాయర్ల నుంచి చివరి ఆయకట్టు భూములకు కూడా నీరందేలా చూడాలి. 4. వ్యవసాయ రుణాలను రీషెడ్యూల్ చేయాలి. 5. రైతులకు కొత్తగా వడ్డీ లేని రుణాలు అందించాలి. 6. ఎల్‌నినో నష్టాలను అంచనా వేసి ప్రతి రైతుకు ఉచితంగా పంటల బీమా వర్తింపజేయాలి. 7. పశుగ్రాసం కొరత తీర్చేందుకు పాడి రైతులకు ప్రత్యేక సబ్సిడీలు ఇవ్వాలి. తక్షణమే మేల్కొని మంత్రులను, ప్రభుత్వ యంత్రాంగాన్ని రంగంలోకి దింపి రైతులను ఆదుకోవాలని షర్మిల సూచించారు. "ఇప్పటికైనా కళ్ళు తెరవకపోతే రైతులు, ఇతర వర్గాల ప్రజలతో కలిసి మీ సర్కారు వెన్ను విరిచి మరీ నిలదీస్తారని మరవకండి" అని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# శ్రీశైలానికి పోటెత్తిన వరద.. నిండుకుండలా మారుతున్న జలాశయం

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం రాత్రి 9 గంటల సమయానికి జూరాల ప్రాజెక్టు నుంచి 2,57,059 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయగా, శ్రీశైలం జలాశయానికి 2,11,331 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది.శ్రీశైలం జలాశయం గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం అది 874.70 అడుగులకు చేరుకుంది. జలాశయం పూర్తిస్థాయిలో నిండటానికి మరో 10 అడుగుల మేర నీరు చేరాల్సి ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 162.81 టీఎంసీల నీరు నిల్వ ఉంది. రానున్న రెండు, మూడు రోజుల్లో నీటి నిల్వ 200 టీఎంసీలను దాటుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరో రెండు రోజుల పాటు సుమారు 2 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగే అవకాశం ఉందని వెల్లడించారు.

# జోరుగా 'ఇంటింటికీ తెలుగుదేశం'.. 13 రోజుల్లో 37 లక్షల ఇళ్లకు!

మొదటిపేజీ తరువాయి

శనివారంతో ఈ కార్యక్రమం 13వ రోజుకు చేరుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, ఈ రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టీడీపీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్నాయి. కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని పార్టీ వర్గాలు తెలిపాయి. 13వ రోజు ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3.56 లక్షల ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. దీంతో గత 13 రోజుల్లో కలిపి మొత్తం 37.21 లక్షల కుటుంబాలను నేరుగా కలిసినట్లు అయింది.ఈ పర్యటనలలో భాగంగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీల అమలు తీరును, ప్రభుత్వం చేపట్టిన ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలను ప్రతి కుటుంబానికి వివరిస్తున్నారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగుతోంది. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటూ పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.

# టీచర్లపై బురదజల్లే చర్యలు సహించడం

## మెగా డిఎస్సీని ..దగా డిఎస్సీ అంటే ఎలా

## అసలు డిఎస్సీ అంటే ర్జతం తెలియని వరే విమర్శలు

## కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదిస్తే నిందలేస్తారా

## కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద డిఎస్సీ టీచర్ల ధర్నా

కర్నూలు,ఆగస్ట్8(ప్రజా సీమ )

వైకాపా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని కోరుతూ మెగా డీఎస్సీ 2025 ఉపాధ్యాయులు కదం తొక్కారు. కడప, అనంతపురం నుంచి భారీగా చేరుకున్న టీచర్లు కర్నూలు కొండారెడ్డి బురుజు నుంచి జెడ్పీ కార్యాలయం వరకు ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయుల నియామకాలపై కుట్రలు చేయొద్దంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. వాస్తవాలు వివరించినా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు చేసిన వారికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.మెగా డీఎస్సీపై వైకాపా కుట్రలను తిప్పికొట్టేందుకే శనివారం చలో కర్నూలు కార్యక్రమాన్ని చేపట్టామని ఉపాధ్యాయులు తెలిపారు. 2025 మెగా డీఎస్సీలో తాము కష్టపడి ఉద్యోగాలు సాధిస్తే ఓర్చుకోలేని వైకాపా నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దగా డీఎస్సీ అంటే టీచర్లందరూ వైసీపీపైన యుద్ధం చేస్తారని వార్నింగ్ ఇచ్చారు. మెగా డీఎస్సీ నిర్వహించిన మంత్రి నారా లోకేశ్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. డీఎస్సీ అంటే చంద్రబాబు... చంద్రబాబు అంటే డీఎస్సీ అని తెలిపారు. టీచర్లపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం చెప్తామంటూ ఉపాధ్యాయులు హెచ్చరించాంంచి మెగా డీఎస్సీ 2025 ఆత్మ గౌరవ ర్యాలీ ప్రారంభమైంది. ఉపాధ్యాయుల హక్కు - న్యాయమైన నియామకాలకు మద్దతు అంటూ ఉపాధ్యాయ సంఘాలు పిలుపునిచ్చాయి. పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగనుంది. కర్నూలు నడిబొడ్డున కొండారెడ్డి బురుజు వద్ద 'థ్యాంక్యూ సీఎం సార్... థ్యాంక్యూ మినిస్టర్ నారా లోకేశ్' అంటూ టీచర్స్ నినాదాలు చేశారు. కొండారెడ్డి బురుజుపైకి ఎక్కిన ఉపాధ్యాయులు.. వైసీపీకి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. 'కష్టపడి చదివి ఉద్యోగాలు పొందాం... ఎవరికీ డబ్బులు ఇవ్వలేదు. మాపై వైసీపీ దుష్ప్రచారం చేయడం తగదు' అంటూ ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజాసీమ

# సంపాదకీయం

## బొద్దింకల వేటలో రాహుల్ !

బొద్దింకలను బుట్టలో వేసుకోవడమెలా? ఇప్పుడు ఇదే ఆలోచనతో కాంగ్రెస్ అప్రకటిత అగ్రనేత రాహుల్ గాంధీ తన ప్రయత్నంలో తను ఉన్నారని చెప్పాలి. బొద్దింకలకు మద్దతుగా ఆయన కార్యక్రమాలు చేస్తున్నారు. నిజానికి ఈ బొద్దింకల వెనక కాంగ్రెస్ పార్టీ కూడా ఉందన్న టాక్ ఒకటి రాజధానిలో చక్కర్లు కొడుతోంది. మోడీని పడగొట్టాలంటే రాహుల్‌తో కావడం లేదు. ఆయన జనం దగ్గర పెద్దగా ప్రతిష్టను సంపాదించలేకపోయారు. యూపిఎ ప్రభుత్వం ఓడినప్పటి నుంచి నానా కష్టాలు పడ్డా లాభం లేకుండా పోతోంది. రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, రిజర్వేషన్లు ఎత్తేస్తారని బాగా ప్రచారం చేయడంతో గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కొంత పుంజుకుంది. అయితే ఇది రాహుల్ నాయకత్వాన్ని పుంజుకునేంతగా మాత్రం కాదు. ఇప్పుడు ఇటీవల దేశంలో ఓ కుదుపు కుదిపిన బొదింకలను బుట్టలో వేసుకునే ప్రయత్నం లో ఉన్నారు. వారి ఆందోళనకు మద్దతుగా పార్లమెంట్‌లో పోరాడుతున్నారు. అలాగే వారితో కలసి పని చేసేందుకు ఉత్సాహ పడుతున్నారు. ఇటీవల ఉద్యమంలో పాల్గొన్న కొందరు విద్యార్థులతో కలసి మీడియా ముందుకు వచ్చారు. ప్రయాగ్ రాజ్‌లో జెన్‌జీలతో కలసి ఆందోళనకు పిలుపునిచ్చారు. ఇవన్నీ కూడా ఓ క్రమపద్దతిలో మోడీని ఢీకొనేందుకు చేస్తున్న ప్రయత్నాలుగా గుర్తించాలి. తాజాగా రైతులు కూడా మళ్లీ రోడ్డెక్కబోతున్నారు.ఈ ఇద్దరిని కలిపితే వాలిలా తన బలం కూడా పెరుగుతుందని భావిస్తున్నట్లుగా ఉంది. ఇకపోతే ఇటీవల రాహుల్ తన ఆహార్యాన్ని కూడా మార్చారు. జీన్స్, టి షర్ట్‌తోనే ఎక్కువగా కనిపిస్తున్నారు. ఖద్దరు బట్టలను ఉత్తికి అవతల పడేశారు. యువతరం మనసులో ఏముందో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీ విధానాలు, నినాదాలను సవరించుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని భావిస్తున్నారు. తమిళనాడు ఎన్నికల ఫలితందీనిని రుజువు చేస్తోంది. ఎన్నికలు రాగానే సరికొత్త సంక్షేమ పథకాలను ప్రకటించి ఓటర్లకు డబ్బు పంచితే చాలన్న భావన ఇప్పటివరకు ఉండేది. తమిళనాడు ఎన్నికలు ఇందుకు భిన్నంగా ఫలితాలను ఇచ్చాయి. టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ డబ్బు పంచకుండాఇ, పెద్దగా ప్రకటనలు చేయకుండా ద్రవిడ పార్టీలను దెబ్బతీసారు. తమిళనాడులో యువతను ఆకట్టుకోవడం ద్వారా విజయ్ అధికారంలోకి వచ్చారు. విజయ్ కూడా ద్రవిడ పార్టీలతో పోటీపడి సంక్షేమ పథకాలు ప్రకటించినా ప్రజలు వాటి గురించి పట్టించుకోలేదు. నిజానికి నేటి తరానికి చెందిన యువత కేవలం సంక్షేమ పథకాలను మాత్రమే కోరుకోవడం లేదు. ప్రభుత్వంలో జవాబుదారీతనం కోరుకుంటున్నారు. ఢిల్లీ నుంచి గల్లీ దాకా వివిధ స్థాయిల్లో జవాబుదారీతనం ఇప్పుడు లోపించింది. అధికార దుర్వినియోగం పెచ్చరిల్లింది. పాలకులు విలాసాలు పెరిగాయి. ప్రభుత్వాలలో ఏ స్థాయిలో కూడా జవాబుదారీతనం కనిపించడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ ఒక్క ఫైలు కూడా దానంతట అది కదిలే పరిస్థితి లేదు. లంచం ఇవ్వనిదే కాగితం కదలని పరిస్థితి. ఈ కారణంగానే ఈ దేశ యువతలో ఆశలు, ఆకాంక్షలతో పాటు నిరాశా నిస్పృహలు చోటుచేసు కుంటున్నాయి. అందుకే అవకాశం రాగానే మార్పును ఆహ్వానిస్తున్నారు. పరీక్షా పేపర్ల లీక్ విషయంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగానే వ్యవహరించింది. తాము చేసే పనులే మంచివనే పరిస్థితికి మోడీ వచ్చేశారు. అందుకే ఆయన ప్రజల గుండెచప్పుడు వినలేకపోతున్నారు. జెన్‌జీ లంతా బొద్దింకల రూపంలో నిరసనలు తెలపడంతో కొంత సర్దుకున్నా, పూర్తిగా సర్దుకునేందుకు సిద్దం కావడం లేదు. దీన్ని అవకాశంగా తీసుకుని రాహుల్ దూకుడు ప్రదర్శిస్తున్నారు. అందుకే దేశంలోని రాజకీయ పార్టీలు బొద్దింకల పేరు ఎత్తగానే భయపడుతున్నాయి. నిన్నటి తరం ఆలోచనలతో, పాత చింతకాయ పచ్చడి విధానాలతో నడుస్తున్న పార్టీలకు ఎన్నికలలో నవతరం నుంచి ప్రతిఘటన ఎదురవుతోంది. యువతరంలో ఆశలు,ఆకాంక్షలు పెరుగుతున్న సమయంలోనే నిరాశా నిస్పృహలు కూడా వారిని కమ్మేస్తున్నాయి. బొద్దింకల ఢిల్లీ ఆందోళన ఇందుకు తాజా ఉదాహరణ. ఈ బొద్దింకలను పట్టేస్తే..మనకు తిరుగు లేదని అందరూ ఆలోచన చేస్తున్నారు. రాహుల్ గాంధీ ఓ అడుగు ముందుకు వేసి వారికి మద్దతుగా పోరాట పంథా అవలంబిస్తున్నారు. పార్లమెంట్ లోపలా, బయటా ఇప్పుడు, విద్యార్థులు, యువత గురించి గట్టిగా మాట్లాడు తున్నారు. యవతరంతో కనెక్ట్ కాని పార్టీలు మెల్లగా తెరమరుగవుతాయని గుర్తించారు. ప్రధాని మోదీ కూడా సామాజిక మాధ్యమాల్లో యువతరం వెలిబుచ్చుతున్న అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని తదనుగుణంగా వ్యూహాలు రూపొందించుకోవాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ ఘూవత్ కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుండి నడిపించిన కాంగ్రెస్ పార్టీ... ఆ తర్వాత దేశాన్ని సుదీర్ఘ కాలం పరిపాలించింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్‌సింగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రధానమంత్రులుగా పనిచేశారు. కాంగ్రెస్ నాయకుల పెడ ధోరణులు కారణంగా నేటి తరానికి దూరం అయ్యారు. పార్టీని ఎప్పటికప్పుడు యువతతో కనెక్ట్ చేసుకునే పనిని కాంగ్రెస్ నాయకులు చేయలేదు. విధానాలను, ఆలోచనలను సవరించుకొని నవీకరించుకోవడంలేదు. డెబ్బై అయిదేళ్లు పైబడిన ప్రధాని నరేంద్ర మోదీ ఈ దేశం యువతతో కనెక్ట్ అవుతుండగా... వయసులో చిన్నవాడైన రాహుల్‌గాంధీ యువతను ఆకట్టుకోలేకపోయారు. ఆలస్యంగా అయినా ఇప్పుడు రాహుల్ యువత గురించి ఆలోచి స్తున్నారు. అయితే బొద్దింకల పార్టీ రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. కేవలం ప్రెజర్ గ్రూపుగా పనిచేస్తామని అభిజిత్ దీప్కే ప్రకటించారు. ఈ క్రమంలో రాహుల్ బుట్టలో పడతారా లేక సొంతగా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తారా అన్నది ముందుందు తేలనుంది. ఓ వైపు రాజ్యాంగం బుక్, మరోవైపు బొద్దింకల ఎజెండాతో ముందుకు సాగడం ద్వారా జాతీయ స్థాయిలో విజయం సాధించి అధికారం చేపట్టాలన్న లక్ష్యంతో రాహుల్ సాగుతున్నారు.

# పవన్ ఎమ్మెల్యే కాకుంటే.. ఉప్పాడ రోడ్డుకు ఈ రక్షణ దక్కేదా?





కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

సముద్రపు కోతకు అడ్డుకట్ట.. పూర్తి కావస్తున్న రోడ్డు పనులుపిఠాపురం నియోజకవర్గఉప్పాడ ప్రజల చిరకాల సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. ఉప్పాడలో సముద్రపు కోతతో తీవ్రంగా దెబ్బతింటున్న రోడ్డును కాపాడేందుకు సముద్రపు అలలు రోడ్డుపైకి రాకుండా భారీ రాళ్లతో రక్షణ చర్యలు చేపట్టారు. ప్రస్తుతం రోడ్డు అభివృద్ధి పనులు కూడా తుది దశకు చేరుకోవడంతో స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది.ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ లేకపోతే ఈ పని సాధ్యమయ్యేదా? అంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు. గతంలో ఎంతోమంది ఎమ్మెల్యేలు వచ్చినా ఉప్పాడ సముద్ర కోత సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేకపోయారని, ఇప్పుడు సమస్యను ప్రాధాన్యంగా తీసుకుని చర్యలు చేపట్టడం అభినందనీయమని ప్రజలు పేర్కొంటున్నారు.పిఠాపురం ప్రజలు అదృష్టవంతులని, తమ ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ ఉండటం వల్లే ఇలాంటి కీలక పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# సమన్వయమా, సమరమా,,,

తెలుగు దేశం

- రసాభాసగా టీడీపీ కార్యకర్తల సమన్వయ సమావేశం
- నాయకత్వంపై సీనియర్ కార్యకర్తల తీవ్ర ఆవేదన
- చిట్వేలి,పెనగలూరు లో రచ్చకెక్కిన సమన్వయం

ఏపీ బ్యూరో(ప్రజా సీమ)



సమన్వయం కాస్త సమరంగా మారింది. సొంత పార్టీ కార్యకర్తలే సమన్వయ కమిటీ సమావేశంలో రచ్చ రంబోలా చేశారు. నియోజకవర్గంలో ఉన్న సీనియర్ నాయకులు కలుపుకొని పోయి స్థానికంలో విజయం సాధించాలని సూచించిన సమన్వయ పరిచే నాయకులు లెక్కచేయకపోవడంతో ఆవేశం కట్టలు తెంచుకొని ఆక్రోషం వెళ్లగక్కుతూ సమన్వయ సమావేశాన్ని బాయ్ కాట్ చేసి టిడిపి నాయకులు చిట్వేలి పెనగలూరు మండలాలలో జోనల్ కోఆర్డినేటర్, పార్లమెంట్ అధ్యక్షుడు, సమన్వయకర్త, టిడిపి ఇన్చార్జ్ ఎదుటే ప్రశ్నల వర్షంతో తమ అసమ్మతి గలాన్ని వినిపించారు. చిట్వేలు మండలంలో సీనియర్ నాయకులను కలుపుకుని పోవాలని డిమాండ్ చేస్తూ అందుకు సమాధానం రాకపోవడంతో సమావేశాన్ని మండల టిడిపి అధ్యక్షునితో పాటు అనేకమంది సీనియర్ నాయకులు బహిష్కరించి తమ డిమాండ్లను నెరవేర్చాలని, పార్టీలో సముచిత స్థానం కల్పించాలని జోనల్ కోఆర్డినేటర్ ముందే కుండ బద్దలు కొట్టినట్లు చెప్పేసి బయటకు వచ్చేశారు. అలాగే పెనగలూరు మండల పరిధిలోని పుల్లారెడ్డి కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించిన టీడీపీ కార్యకర్తల సమన్వయ సమావేశం కొంతసేపు రసాభాసగా మారింది. పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు, తమకు జరుగుతున్న అన్యాయంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ పార్టీ ముఖ్య నాయకుల దృష్టికి పలు అంశాలను తీసుకెళ్లారు.సమావేశానికి హాజరైన జోనల్ ఇన్‌చార్జి సత్య, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు, రైల్వేకోడూరు నియోజకవర్గ పరిశీలకులు నాగేశ్వరరావు యాదవ్ ఎదుట కార్యకర్తలు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. ముఖ్యంగా నియోజకవర్గ ఇన్‌చార్జి ఎవరు రూపానంద రెడ్డి నా లేక వారి కుటుంబ సభ్యుల అని ప్రశ్నించారు. నియోజకవర్గ వ్యవహారాల్లో కుటుంబ సభ్యుల జోక్యం ఎంతవరకు సమంజసం అని, మండల స్థాయి పార్టీ వ్యవహారాల్లో అధిక జోక్యం ఎందుకు అంటూ కొందరు కార్యకర్తలు ప్రశ్నించినట్లు సమాచారం.



### స్థానిక నాయకులకు సమాచారం ఇవ్వడం లేదంటూ ఆవేదన,,,

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీతో పాటు ఇతర పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించే సమయంలో స్థానిక గ్రామ కమిటీ అధ్యక్షులు, మండల కమిటీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జీలకు సమాచారం ఇవ్వడం లేదని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన స్థానిక నాయకులను కార్యక్రమాలకు దూరంగా ఉంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

### ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు కావడం లేదంటూ ఫిర్యాదులు,,,

మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో టీడీపీ కార్యకర్తలకు పనులు జరగడం లేదని పలువురు కార్యకర్తలు సమావేశంలో ప్రశ్నించారు. ఏదైనా పని కోసం నియోజకవర్గ నాయకులు చెప్తేనే పనులు చేస్తామని అధికారులకు అంటున్నారని, అది ఎంతవరకు న్యాయం అని వాపోయారు.

అధికారం కోసం పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలను అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోకపోవడం ఎంతవరకు న్యాయం అని కార్యకర్తలు ప్రశ్నించారు. పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తమను పట్టించుకోవడం లేదని కొందరు సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది.

### ఒక్కసారిగా బయటపడ్డ కార్యకర్తల అసంతృప్తి,,,

కార్యకర్తలు వరుసగా తమ సమస్యలను, అసంతృప్తిని వ్యక్తం చేయడంతో సమావేశంలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొన్నట్లు సమాచారం. చాలాకాలంగా తమలో పేరుకుపోయిన ఆవేదన ఒక్కసారిగా బయటపడటంతో సమావేశం రసాభాసగా మారిందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఇదే తరహా పరిస్థితి చిట్వేల్ మండలంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలోనూ కనిపించినట్లు సమాచారం. దీంతో నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో కార్యకర్తల అసంతృప్తి పై పార్టీ నాయకత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### కార్యకర్తలను కలుపుకుపోతారా.. గాలికి వదిలేస్తారా?,,

పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు వెళ్లాల్సిన బాధ్యత నియోజకవర్గ నాయకత్వంపై ఉందని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. మండల, గ్రామ స్థాయి నాయకులతో సమన్వయం చేసుకుంటూ వారి సమస్యలను పరిష్కరించి పార్టీని బలోపేతం చేస్తారా, లేక కార్యకర్తల అసంతృప్తి ఇలాగే కొనసాగుతుందా అన్నది వేచి చూడాల్సి ఉంది.

ప్రజాసీమ

# సమాజంలో హైందవ ధర్మపరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## - వీ.హెచ్.పి ప్రముఖులు గుమ్మళ్ల సత్యం,శ్రీనివాసులు నాయుడు స్పష్టం

## - శ్రీపంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానం ట్రస్ట్ సభ్యులచే ఘనసన్మానం

మదనపల్లె (ప్రజా సీమ) :

విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర్ క్షేత్ర సంఘటన మంత్రి గుమ్మళ్ల సత్యం,విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంత ఉపాధ్యక్షులు శ్రీనివాసులు నాయుడులు శనివారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పర్యటనకు విచ్చేశారు.వారికి వీ.హెచ్.పి మదనపల్లె జిల్లా అధ్యక్షులు గట్టి రామ్మోహన్,కార్యదర్శి సోంపల్లె సురేష్ బాబు,సహ కార్యదర్శులు ఇ.నాగప్రసాద్ నాయుడు,కె.రమణా రెడ్డి,కోశాధ్యక్షులు సుధాకర్,రింగు రోడ్డులో వెలసిన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానం ట్రస్ట్ సభ్యులు ఎం.శంకర,నాగరాజు రెడ్డి,నాగప్రసాద్ నాయుడు,శివారెడ్డి మరియు విష్ణుప్రియ ఎంటర్ప్రైజెస్ ప్రతినిధి సిద్ధు అపూర్వ స్వాగతం పలికారు.ముందుగా వారు శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇందులో భాగంగా దేవస్థానం అభివృద్ధి,ధార్మిక కార్యక్రమాలు,హిందూ సమాజ ఐక్యత మరియు ధార్మిక చైతన్యానికి సంబంధించిన పలు అంశాలపై పరస్పరం చర్చించారు.హిందూ ధర్మ పరిరక్షణ ,దేవాలయాల సంరక్షణ,సమాజంలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడం వంటి అంశాల్లో సమిష్టి కృషి అవసరమని వారు పేర్కొన్నారు.శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానం ట్రస్ట్ సభ్యులు చూపిన ఆత్మీయతకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర మదనపల్లి జిల్లా నుండి కార్యక్రమాలను మరింత



విస్తృతం చేయాలని సూచించారు.సమాజంలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు స్పష్టం చేశారు.

# రాజకీయ ఉనికి కోసం ఆరాటపడుతున్న వైసీపీ నేతలు

## - మెగా డీఎస్సీపై దుష్ప్రచారం వారి వైఖరికి నిదర్శనం

## - ఘాటుగా విమర్శించిన తెలుగుదేశం నాయకులు

మదనపల్లె (ప్రజా సీమ) :

రాజకీయ ఉనికి కోసం వైఎస్సార్ సీపీ నాయకులు ఆరాటపడుతున్నారని, పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీ -2025పై ఆ పార్టీ నేతలు దుష్ప్రచారం మొదలుపెట్టి కొత్త డ్రామాకు తెరతీశారని తెలుగుదేశం నాయకులు ఆరోపించారు.శనివారం దేవత నగర్ నందు గల టిడిపి రాజంపేట పార్లమెంటు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,మదనపల్లె పట్టణ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ,మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, విశ్వబ్రాహ్మ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,బోయ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రభాకర్,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు నాగూర్ వలి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్సీ ద్వారా వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించిన కూటమి ప్రభుత్వ విజయాన్ని జీర్ణించుకోలేక వైసీపీ విష ప్రచారం మొదలు పెట్టిందన్నారు.పరీక్షలు రాసి అర్హత సాధించిన అభ్యర్థులను,వారి కష్టాన్ని,వారి కుటుంబాల ఆశయాలను అవమానించే విధంగా వైసీపీ వ్యవహరిస్తోందని విమర్శించారు.వైసీపీ నాయకులు డీఎస్సీపై చేస్తున్న ఆరోపణలు విద్యార్థుల ప్రతిభను కించపరిచే చర్యలేనని ,ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులందరినీ అనుమానాస్పదంగా చూపిస్తూ యువతలో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మెగా డీఎస్సీ పై అక్రమాలు జరిగాయని చెబుతున్న వైసీపీ నేతలు జగన్ అండ్ కో బహిరంగ చర్చకు రావాలని పలుమార్లు టీడీపీ ప్రజాప్రతినిధులు సవాలు విసిరినా ఒక్క ఆధారం కూడా చూపించలేకపోయారని ఎద్దేవా చేశారు.నారా లోకేష్ రాజీనామా చేయాలని వైసీపీ నేతలు డిమాండ్ చేయడం సిగ్గుచేటన్నారు.మెగా డీఎస్సీపై కోర్టులను ఆశ్రయించిన వైసీపీ అనుబంధ వర్గాలు అక్కడ కూడా ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయాయని,చివరకు వారి న్యాయవాదులే క్షమాపణలు చెబుతూ కేసులను ఉపసంహరించుకున్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. అలాంటి పరిస్థితుల్లోనూ మళ్లీ అదే అంశంపై రాజకీయ డ్రామాలు చేయడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకూడదనే దురుద్దేశ్యంతో నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి వివిధ



కోర్టుల్లో దాదాపు 240 కేసులు వేయించారని ఆరోపించారు.అయినప్పటికీ కూటమి ప్రభుత్వం వెనక్కి తగ్గకుండా కేవలం 148 రోజుల్లోనే 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి రికార్డు సృష్టించిందన్నారు.జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఒక్క మెగా డీఎస్సీ కూడా నిర్వహించలేదని,జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో పూర్తిగా విఫలమైన వైసీపీ ఇప్పుడు ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వాన్ని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు .వాలంటీర్,సచివాలయ నియామకాల సమయంలో ఉద్యోగాలు అమ్ముకున్నారనే ఆరోపణలు స్వయంగా వారి పార్టీ ఎంపీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.వైసీపీ పాలనలో జరిగిన గ్రూప్-1 పరీక్షల వ్యవహారం,పేపర్ల మూల్యాంకనంలో చోటుచేసుకున్న వివాదాలు రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు.అర్హత లేని వ్యక్తులతో పరీక్షా పత్రాలు దిద్దించారని మండిపడ్డారు.ఇప్పటికైనా వైసీపీ నాయకులు తమవిధానాలు మార్చుకోకపోతే,ఆ పార్టీ భూస్థాపితం కావడం ఖాయమని వారు హెచ్చరించారు.

# మిట్స్ అభివృద్ధికి పూర్వవిద్యార్థులు సహకారం అందించాలి





## ఛాన్సల్లర్ డాక్టర్ సి.యువరాజ్ పిలుపు

## - అట్టహాసంగా ఈసీఈ పూర్వ విద్యార్థుల అల్యూమిని మీట్

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఈసీఈ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్) విభాగం వారు మరియు మిట్స్ అల్యూమిని రిలేషన్స్ సెల్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల అనుస్మరణం -2కే26 అల్యూమిని మీట్ కార్యక్రమాన్ని శనివారం ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,డాక్టర్ జి.నాగశ్వేత మరియు పూర్వ విద్యార్థులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.మిట్స్‌లో చదువుకున్న 2009-2013 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఎంతో ఆత్మీయంగా ఒకరినొకరు కలుసుకుని,తమ విద్యార్థి జీవితంలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ మిట్స్‌లో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు తమ ప్రతిభ,కృషి మరియు నైపుణ్యాలతో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలను సాధించడం యూనివర్సిటీకి ఎంతో గర్వకారణమన్నారు.పూర్వ విద్యార్థులు యూనివర్సిటీతో తమ అనుబంధాన్ని కొనసాగిస్తూ ప్రస్తుత విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించాలని కోరారు.ఈ సందర్భంగా అల్యూమిని రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ జి.నాగశ్వేత మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమన్నారు.పూర్వ విద్యార్థుల మధ్య బలమైన నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసి,వారందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా వారి అనుభవాలు,జ్ఞానం మరియు పరిశ్రమల పరిచయాలను ప్రస్తుత విద్యార్థులకు ఉపయోగపడేలా చేయవచ్చని తెలిపారు.అనంతరం పూర్వ విద్యార్థులు శేఖర్,శ్రీదేవి మరియు సునీల్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం డిగ్రీ లేదా మంచి మార్కులు మాత్రమే ఉద్యోగం సాధించడానికి సరిపోవని,టెక్నికల్ స్కిల్స్‌తోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్,ప్రాబ్లమ్ సాల్వింగ్,టీమ్‌వర్క్,లీడర్‌షిప్,ఆత్మవిశ్వాస ం మరియు కొత్త టెక్నాలజీలపై అవగాహనను పెంపొందించుకోవాలని సూచించారు.విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాన్ని ముందుగానే గుర్తించి,ఆ రంగానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంతోపాటు ప్రాజెక్టులు ,ఇంటర్న్‌షిప్‌లు, సర్టిఫికేషన్ కోర్సులు మరియు పరిశ్రమ ఆధారిత శిక్షణలో పాల్గొనాలని తెలిపారు.ఇంజినీరింగ్ అంటే కేవలం సాఫ్ట్‌వేర్ ఉద్యోగం మాత్రమే కాదని ఈ.సి.ఈ విద్యార్థులు వి.ఎల్.ఎస్.ఐ డిజైన్,సెమీకండక్టర్ టెక్నాలజీ,ఎంబెడెడ్ సిస్టమ్స్,పి.సి.బి డిజైన్ ,ఎలక్ట్రానిక్ సిస్టమ్స్,టెలికమ్యూనికేషన్స్, 5జి/6జి కమ్యూనికేషన్,ఐ.ఓ.టి, రోబోటిక్స్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హార్డ్‌వేర్ సిస్టమ్స్ వంటి రంగాల్లో కెరీర్ అవకాశాలను పొందవచ్చని తెలిపారు.ప్రస్తుత విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు ,ఉద్యోగ అవకాశాలు, పరిశ్రమల పరిచయాలు మరియు సాంకేతిక మార్గదర్శకత్వం అందించేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిట్స్ ఇండస్ట్రీ రిలేషన్స్-అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.ఎం బాలాజీ,డాక్టర్ విక్రమ్,డాక్టర్ జి.సుబ్బారావ్,కోఆర్డినేటర్ చరణ్ కుమార్

## సీనియర్ పాత్రికేయుడు యుగంధర్ ఆరోగ్యం కుదుట పడాలి

### - రాందాస్ చౌదరి,శ్రీరామ్ చినబాబుల ఆకాంక్ష

### - వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ

మదనపల్లె (ప్రజా సీమ)

: గత నెలలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హాన్స్ ఇండియా జాతీయ దినపత్రిక రిపోర్టర్ యుగంధర్ (చిన్న) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల డిశ్చార్జ్ అయి ఇంటికి చేరుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి,రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబులు శనివారం యుగంధర్ నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా యుగంధర్ ఆరోగ్య పరిస్థితిని ఇరువురు నాయకులు అడిగి తెలుసుకున్నారు.ఆయనకు ధైర్యం చెప్పి,త్వరగా సంపూర్ణంగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఎలాంటి ఆందోళన చెందవద్దని,అవసరమైన సమయంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.సీనియర్ రిపోర్టర్ యుగంధర్ త్వరగా కోలుకుని తిరిగి తన విధుల్లో చురుగ్గా పాల్గొనాలని గంగారపు రాందాస్ చౌదరి,శ్రీరామ్ చినబాబు ఆకాంక్షించారు.ఈ పరామర్శలో యాలగిరి దొరస్వామి నాయుడు,ఖాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## కేవీ పల్లిలో వైఎస్సార్‌సీపీ భారీ ర్యాలీని విజయవంతం చేయండి.

### విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలిరావాలి

### వైఎస్సార్సీపీ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి పిలుపు..

పీలేరు ప్రజాసీమ:



రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, నిరుద్యోగ యువత సమస్యలను పట్టించుకోని కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ ర్యాలీని విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి విలువ్రనిచ్చారం. పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థులు, యువత సమస్యలపై పోరాటాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, దీనికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి చెల్లించాలని కోరారు.ఈ డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 10న కేవీ పల్లి మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయిలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ర్యాలీలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, నిరుద్యోగ యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం చేపడుతున్న ఈ ఉద్యమానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలిచి, భారీగా తరలివచ్చి ర్యాలీని జయప్రదం చేయాలని పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ప్రిన్స్ మహేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు

### - నేడు పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు

మదనపల్లె (ప్రజా సీమ) :

దైవం మానుష్యా రూపేణా - 5000పైగా చిన్నారుల గుండె ఆపరేషన్లు చూపించిన సినీ హీరో సూపర్ స్టార్ మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ముందస్తుగా మదనపల్లిలో పూలతో మహేష్ బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శనివారం సూపర్ స్టార్ కృష్ణ అండ్ మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ అభిమానాన్ని సేవా మార్గంలో పలు సేవా కార్యక్రమాలు మదనపల్లిలో మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో మహేష్ బాబు అభిమానులు వైస్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్,అభిమానులు సైఫుల్ల,మషుక్,తయుబ్,ఆఫ్రిద్,హబీబ్,ఫసి,మహమ్మద్,ఆనంద్,వినీత్,సోహైల్,సీనియర్ అభిమానులు షామీర్,రఫీ,కేశవ్ పాల్గొన్నారు.



ప్రజాసీమ

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలతో దేశభక్తిని చాటుదాం

- 12 నుంచి 14 వరకు పట్టణంలో తిరంగా ర్యాలీలు
- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెలో జరగబోవు మొదటి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పే విధంగా నిర్వహించాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు ప్రత్యేక ర్యాలీలు 14వ తేదీ రాత్రి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి జయప్రదం చేయడంపైన శనివారం తన కార్యా లయంలో ఎమ్మెల్యే ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,ఉపాధ్యాయులు,కళాకారులు, యువజనులు,విద్యార్థి సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా సోమవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వేడుకలు నిర్వహణపై యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరుగుతుందని,12,13,14వ తేదిలు ప్రత్యేకంగా స్వాతంత్ర దినోత్సవ సందేశాన్ని,ఐక్యతను చాటి చెప్పే తిరంగా ర్యాలీలు కొనసాగుతాయన్నారు.భారత పౌరులు ఐక్యతను చాటి చెబుతూ,విలువలను పెంపొందించి,సమగ్రతను చాటి చెప్పే విధంగా వేడుకలు సాగుతాయన్నారు.అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లెను సాధించుకున్న తర్వాత,మొట్టమొదటి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జయప్రదం చేయడంలో ప్రజలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు.జాతీయ పండుగ స్వాతంత్ర దినోత్సవాని పురస్కరించుకొని 14వ తేదీ రాత్రి జరిగే వేడుకలకు ప్రత్యేకంగా కళాకారుల బృందంతోపాటు జబర్దస్త్ టీం,పలువురు ప్రముఖులను ఆహ్వానించడం జరిగిందని స్పష్టం చేశారు.కదిరి రోడ్డు లో స్థానిక టిప్పు సుల్తాన్ మైదానంలో స్వతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు అన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో విజయ భారతి విద్యాసంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు,ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ,టిడిపి రాష్ట్ర చేనేత నాయకులు బొమిశెట్టి పురుషోత్తం,శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ చౌదరి,రామిశెట్టి కృష్ణ (కమలామర్రి),వివిధ విద్యా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.





# జ్యోతి గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి

సిద్ధవటం ప్రజా సీమ

రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలం జ్యోతి గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అందించిన నమ్మకం అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రతి కుటుంబానికి వివరిస్తూ బూత్ కమిటీ అధ్యక్షులు గంగానంద్ రెడ్డి మరియు బిఎల్ఏ రాజమునిరెడ్డి, పలువురు తెలుగుదేశం కార్యకర్తలతో కలిసి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆత్మకూర్ అబ్జర్వర్ శనివారపు మోహన్ రెడ్డి డోర్ టు డోర్ అభివృద్ధి సంక్షేమ కరపత్రాలను ప్రజలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఆయన తెలియజేశారు. కూటమి ప్రభుత్వం గ్రామాల మరియు పట్టణాల్లో రోడ్లు,త్రాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నామని వివరించారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం మరియు స్త్రీశక్తి వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఆర్థిక సాధికారత లభిస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మరియు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు గారి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





# నిరుద్యోగులు,యువతను నిలువునా ముంచిన సీఎం చంద్రబాబు





- డీఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణకు భయమెందుకు
- నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి
- మదనపల్లె రిలే నిరాహార దీక్షలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి విమర్శలు

మదనపల్లె (ప్రజా సీమ) :

డీఎస్సీ-2025 నియామక ప్రక్రియలో, ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా ఎంపికల్లో అక్రమాలు జరిగాయంటూ వస్తున్న ఆరోపణలపై సీబీఐతో సమగ్ర,నిష్పాక్షిక విచారణ జరిపించాలని,విచారణలో వాస్తవాలు వెలుగులోకి వచ్చేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మదనపల్లెలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన,విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి.పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న దీక్షలకు మూడో రోజయిన శనివారం మాజీ మంత్రి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,అన్నమయ్య జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథరెడ్డి,తంబళ్లపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ డీఎస్సీ-2025 నియామక ప్రక్రియపై అభ్యర్థుల్లో,నిరుద్యోగ యువతలో తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నా ప్రభుత్వం వాటికి సమాధానం చెప్పకుండా తప్పించుకునే ధోరణి అవలంబిస్తోందని విమర్శించారు.అక్రమాలపై ఆరోపణలు ఎదురవుతున్నప్పుడు విచారణకు ఆదేశించడం ప్రభుత్వ బాధ్యత అని,విచారణకు భయపడాల్సిన అవసరం లేదన్నారు.నీట్ పరీక్షల నిర్వహణపై పరోక్షంగా బాధ్యత వహించాల్సి వచ్చిన సందర్భంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ,డీఎస్సీ-2025పై రాష్ట్రంలో ఇంతటి తీవ్ర ఆరోపణలు ,అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎందుకు బాధ్యత వహించడం లేదని ప్రశ్నించారు.స్పోర్ట్స్ కోటా ఎంపికలపై అభ్యర్థులు అనేక సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం నిజంగా పారదర్శకంగా వ్యవహరిస్తే సీబీఐ విచారణకు ఎందుకు వెనుకాడాలి,లోకేష్ ముందుగా తన మంత్రి పదవికి రాజీనామా చేసి,స్వతంత్ర దర్యాప్తును ఎదుర్కొని తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.స్పోర్ట్స్ కోటా ఎంపికల విషయంలో అర్హతలు,క్రీడా ధ్రువపత్రాల పరిశీలన,ఎంపిక విధానం తదితర అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.డీఎస్సీ కార్యాలయంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేసినట్లు పేర్కొంటున్న పురం నవీన్ టాపర్‌గా నిలిచారనే అంశం కూడా ప్రజల్లో,అభ్యర్థుల్లో అనుమానాలకు తావిచ్చిందని,ఈ అంశంతోపాటు మొత్తం ఎంపిక ప్రక్రియపై సమగ్ర విచారణ జరగాలని అన్నారు.అనంతరం అన్నమయ్య జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథరెడ్డి మాట్లాడుతూ డీఎస్సీపై వస్తున్న ఆరోపణలను ప్రభుత్వం తేలిగ్గా తీసుకోవడం సరికాదన్నారు.లక్షలాది మంది నిరుద్యోగ యువత జీవితాలు,వారి కుటుంబాల భవిష్యత్తు ఉపాధ్యాయ నియామకాలతో ముడిపడి ఉందని పేర్కొన్నారు.ఆరోపణలను కేవలం రాజకీయ విమర్శలుగా కొట్టిపారేయకుండా,ప్రతి అంశాన్ని స్వతంత్ర దర్యాప్తు సంస్థతో పరిశీలించి ప్రజలకు వాస్తవాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టేందుకు కూటమి ప్రభుత్వం కొత్త కార్యక్రమాలకు తెరలేపడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.ఒకవైపు యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి,మరోవైపు ఉద్యోగ నియామక ప్రక్రియలపై అనుమానాలు తలెత్తేలా వ్యవహరించడం దారుణమన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనాథ్ రెడ్డిలు మాట్లాడుతూ డీఎస్సీ అభ్యర్థుల భవిష్యత్తుతో రాజకీయం చేయవద్దని,ఆరోపణలు నిజం కాదని ప్రభుత్వం భావిస్తే సీబీఐ విచారణకు ఆదేశించి నిజాలను ప్రజల ముందుంచాలి.విచారణలో తప్పు లేదని తేలితే ప్రభుత్వానికే క్లీన్‌చిట్ లభిస్తుందని,అందుకు బదులుగా విచారణను తప్పించుకునే ప్రయత్నం చేయడం మరిన్ని అనుమానాలకు తావిస్తోందన్నారు.నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు దశలవారీగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.మూడో రోజు రిలే నిరాహార దీక్షల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన,విద్యార్థి విభాగాల ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని,మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి -- నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మనుజా రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ జింకా చలపతి,వైఎస్సార్‌సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,రాష్ట్ర ప్రచార కార్యదర్శి సి.పి.రాఘవ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్.మస్తాన్ ఖాన్,సిబ్యాల విజయభాస్కర్,యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె.ఇర్ఫాన్,విద్యార్థి విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి హేమంత్ కుమార్,పవన్ రాయల్,జిల్లా కార్యదర్శి ఫిరోజ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ గుదిటి చరణ్,తాజ్ బాషా,నూర్ మొహమ్మద్ ఖాన్,తాహిర్,నాసీర్, నూరుల్లా,ప్రసాద్ బాబు,శ్రీనివాసులు ,సుగుణ ఆంజనేయులు,ఈశ్వర్ నాయక్,శీలం రమేష్,వెలుగు చంద్ర,బొమ్మిశెట్టి మధు,ఎన్.నవాజ్ అలీ ఖాన్,నూరుల్లా,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లె నాగార్జున నాయుడు,తాజ్ బాషా (క్వాలిటీ నట్స్) చెన్నకృష్ణ,నవీన్,అరుణ్,కొవ్వేమ్మ పల్లి శ్రీనివాసులు రెడ్డి,ఆర్.ఐ.రమణ రెడ్డి,బీరంగి రేవతి,శారదా రెడ్డి,వినూత బాయ్,మేరీ,నాగమణి,ధనలక్ష్మి,మంజుల, యూనస్, వలసపల్లి నాగరాజ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,తాళే సుబ్రహ్మణ్యం,షేక్ జబి,మాధవ రెడ్డి,ఆవుల సోమశేఖర్ రెడ్డి,సాంబశివ రెడ్డి,ఆవుల విశ్వనాథ్, చీకలబైలు చంద్ర,చలపతి,సత్తార్,జైనుల్లా,ఫక్రుద్దీన్,సమద్,సాధిక్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 3వ రోజు కొనసాగిన వైఎస్సార్సీపి రిలే నిరాహార దీక్ష.





## ఉద్యోగాల భర్తీలో అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించాలి.

## నిరాహార దీక్షకు మద్దతు ప్రకటించిన కళాకారులు, మేధావులు, విద్యార్థులు, మహిళలు.

రైల్వే కోడూరు ( ప్రజాసీమ ):

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు పట్టణంలోని స్థానిక గాంధీ విగ్రహం వద్ద రైల్వేకోడూరు నియోజకవర్గ వైసిపి పార్టీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ అక్రమాలపై చేపట్టిన రిలే నిరాహార దీక్ష మూడవరోజు ఓబులవారిపల్లి మండల వైసిపి కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, పుల్లంపేట వైయస్సార్సీపీ కన్వీనర్ ముస్తాక్, మరియు రాయలసీమ జోన్ వైసీపీ బూత్ కమిటీ అధ్యక్షులు, డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, వైసిపి రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి సుంకేసుల రఫీ లు మూడవరోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా దీక్షా శిబిరంలో కూర్చున్న వైసిపి నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ ఉద్యోగాల నియామకాల్లో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అక్రమాలు, నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టామని,?లక్షలాది ఉద్యోగాల పేరిట నిరుద్యోగులకు మోసంసంవత్సరానికి 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, కేవలం 16 వేల డిఎస్సి పోస్టులకే పరిమితమైందని విమర్శించారు. ఇందులో కూడా దాదాపు 400 పోస్టులను ఎటువంటి అర్హతలు లేకుండా, కేవలం నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొన్నారనే కారణంతో అడ్డగోలుగా కట్టబెట్టారని ఆరోపించారు.?సిబిఐ విచారణకు ఎందుకు భయం?గతంలో నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంలో దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువత రోడ్డుపైకి వచ్చి పోరాటం చేసినప్పుడు కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో జరిగిన ఉద్యోగాల భర్తీ అక్రమాలపై ప్రభుత్వం నిర్భయంగా సిబిఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎలాంటి ఆరోపణలు వచ్చినా స్వయంగా అసెంబ్లీలోనే సిబిఐ విచారణకు ఆదేశించే ధైర్యం చూపారు. కానీ 40 ఏళ్ల అనుభవం ఉందని చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఆ ధైర్యం ఎందుకు లేదు అని ప్రశ్నించారు. కేవలం నారా లోకేష్‌ను కాపాడుకోవడానికే సిబిఐ విచారణకు వెనుకాడుతున్నారు అని, ?పారదర్శకతకు వైఎస్ జగన్ పాలనే నిదర్శనంవై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పారదర్శకంగా 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశారని, ఎలాంటి లీకేజీలు, అవకతవకలకు తావులేకుండా నియామకాలు చేపట్టారని స్పష్టం చేశారు. కేవలం 16 వేల పోస్టులను కూడా పారదర్శకంగా భర్తీ చేయలేక కూటమి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు.?రాబోయే రోజుల్లో జరిగే ఉద్యోగ ప్రకటనలు, నియామకాలైనా పారదర్శకంగా జరగాలంటే తక్షణమే ప్రస్తుత అక్రమాలపై సిబిఐ ఎంక్వైరీ వేయాలని, లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రభుత్వ మెడలు వంచుతామని నాయకులు హెచ్చరించారు. అనంతరం దీక్ష శబరిలో కూర్చున్న వైఎస్ఆర్సిపి నాయకులకు నిమ్మరసం ఇచ్చి చిట్వేల్ వైఎస్ఆర్సిపి కన్వీనర్ చెవు శ్రీనివాసరెడ్డి దీక్ష విరిమింపజేశారు. దీక్ష శిబిరము ను నియోజకవర్గ పరిశీలకులు సహదేవరెడ్డి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి సి డి నాగేంద్ర, టంగుటూరి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ దుర్గాప్రసాద్, మారే సుకుమార్,మాదినేని వెంకటరెడ్డి,కొమ్మురు నారాయణరెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, రామ్నాథ్,మాజీ ఎంపీటీసీ ఖలీల్ భాష, జడ్పిటిసి రమణ, జయకృష్ణ రెడ్డి, జడ్పీటీసీ రత్నమ్మ, జిల్లా కోఆప్షన్ సభ్యుడు అన్వర్ భాష, పట్టణ అధ్యక్షుడు సీహెచ్ రమేష్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, గునిశెట్టి రమేష్, మాజీ సర్పంచ్ రామకృష్ణ, బుడిగి శివయ్యతో పాటు పార్టీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాసీమ

# పీలేరులో వ్యక్తి దారుణ హత్య!

**యాక్సిడెంట్‌గా చిత్రీకరించేందుకు జాతీయ రహదారిపై మృతదేహం**

**భార్య, కుమారుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు**

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్**

పీలేరు, ప్రజాసీమ :

అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురై, మృతదేహాన్ని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నంలో భాగంగా జాతీయ రహదారిపై పడవేసిన ఘటన కలకలం రేపింది. పీలేరు పట్టణంలోని తిరుపతి మార్గంలో జగనన్న కాలనీ సమీపంలో శనివారం మృతదేహం లభించడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు పీలేరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అయితే అక్కడ రోడ్డు ప్రమాదం జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు కనిపించకపోవడంతో పోలీసులు అనుమానంతో పరిసర ప్రాంతాలను పరిశీలించారు. రోడ్డుపై రక్తపు మరకలు, మృతదేహాన్ని ఈడ్చినట్లు కనిపించిన ఆనవాళ్లు గుర్తించారు. ఆ జాడలను అనుసరిస్తూ పోలీసులు దర్యాప్తు చేపట్టగా అవి పీలేరు పట్టణంలోని డిష్ కాలనీ వైపు వెళ్లినట్లు గుర్తించారు. అక్కడ మృతుడి ఫొటోను స్థానికులకు చూపించగా, అతడిని డిష్ కాలనీలో నివాసం ఉంటున్న సుబ్రహ్మణ్యంగా గుర్తించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీఘటనపై సమాచారం అందుకున్న రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్, పీలేరు ఇన్‌చార్జి కలకడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ పోలీసు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, క్లూస్ టీం సహాయంతో వేలిముద్రలు, రక్తపు నమూనాలు తదితర ఆధారాలను సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పీలేరు




ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి వచ్చిన బంధువులు, స్థానికులను డీఎస్పీ విచారించి ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. మృతుడి తండ్రి కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతుడి భార్య ఉమాదేవి, కుమారుడు లోహిత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. హత్యకు గల కారణాలు ఏమిటి? ఘటనలో మరెవరైనా ప్రమేయం ఉందా? మృతదేహాన్ని జాతీయ రహదారిపై ఎందుకు పడవేశారు? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక, క్లూస్ టీం సేకరించిన ఆధారాలు, పోలీసుల విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ ఘటనపై కలకడ ఎస్సై రామాంజనేయులు, పీలేరు అదనపు ఎస్సై రహీం, క్లూస్ టీం సభ్యులు, పోలీసు సిబ్బంది దర్యాప్తులో పాల్గొన్నారు. మృతికి గల అసలు కారణాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## రహదారి కి అడ్డంగా ఉన్న దుకాణాలు తొలగించండి

**ఒంటిమిట్ట సర్కిల్ ఇన్సెక్టర్ వెంకటేశ్వర్లు**

సిద్ధవటం (ప్రజా సీమ )

రహదారికి ఇరువైపుల ఉన్న అడ్డంకులు తొలగించాలని దుకాణదారులు యజమానులకు ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు మండలంలోని భాకరాపేట, మాధవరం గ్రామాలలో శనివారం సాయంత్రం రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణాలు తొలగింపు చేసుకోవాలని దుకాణదారులు యజమానులకు సిఐ వెంకటేశ్వర్లు సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారికి అడ్డంగా ఉన్న దుకాణాల వల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని దీనివల్ల ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని సూచించారు ట్రాఫిక్ సమస్యలు తెలుసుకుంటా దుకాణదారుల యజమానులు తగు ఏర్పాట్లు చేసుకోవాలని హైవే రోడ్ లో డాబా హోటల్లో యజమానులు రాత్రి 10 గంటలకు మూసివేయాలని లేనిపక్షంలో కఠినమైన నిర్ణయం తీసుకుంటామని హెచ్చరించారు కొంతమంది ద్విచక్ర వాహనదారులు కిరాణా షాపుల వద్ద వాహనాలు నిలుపుదల చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియంత్రణ పాటించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సుబ్బరామచంద్ర స్థానిక పోలీసులు పాల్గొన్నారు



# ఆదిత్య కళాశాలలో ఏఐ,ఆవిష్కరణలు,అవకాశాలపై సాంకేతిక ప్రసంగం







**- ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సాంకేతిక నిపుణుడు ఎం.గంగాధర్ రెడ్డి**

మదనపల్లె (ప్రజా సీమ) :

పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఎసిఈఎం)లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగం ఆధ్వర్యంలో శనివారం కృత్రిమ మేధస్సు ఆవిష్కరణలు మరియు అవకాశాలు అనే అంశంపై సాంకేతిక ప్రసంగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడవ సంవత్సరం బీ.టెక్,కంప్యూటర్ సైన్స్ మరియు అనుబంధ విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సాంకేతిక నిపుణుడు ఎం.గంగాధర్ రెడ్డి కేవైద్రే సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థ వ్యవస్థాపకులు మరియు ముఖ్య కార్యనిర్వహణ అధికారి,ముఖ్య వనరుల వ్యక్తిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు కృత్రిమ మేధస్సు రంగంలోని ప్రస్తుత పరిణామాలు,నూతన ఆవిష్కరణలు,పారిశ్రామిక రంగంలో కృత్రిమ మేధస్సు వినియోగం,ఉపాధి అవకాశాలు మరియు భవిష్యత్‌లో ఉన్నత ఉద్యోగ అవకాశాలు గురించి వివరించారు. కృత్రిమ మేధస్సు రంగంలో వస్తున్న వేగవంతమైన మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను,సృజనాత్మక ఆలోచనా విధానాన్ని మరియు సమస్య పరిష్కార సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులు కేవలం సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవడమే కాకుండా ఆ పరిజ్ఞానాన్ని ఉపయోగించి సమాజానికి ఉపయోగపడే నూతన పరిష్కారాలను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ యాజమాన్య ప్రతినిధులు కార్యదర్శి ఆర్.రామమోహన్ రెడ్డి,అధ్యక్షులు ఎం.నాగమల్లా రెడ్డి,కళాశాల సంచాలకులు డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యల పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని పరిశోధన,ఆవిష్కరణలు మరియు పారిశ్రామిక రంగ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగాధిపతి మరియు కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎం.రోషిణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమ సమన్వయకర్తగా డి. రామకాంత్,సహాయ ఆచార్యులు,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగం వ్యవహరించారు. విభాగంలోని అధ్యాపక బృందం కార్యక్రమ నిర్వహణలో చురుకుగా పాల్గొని విద్యార్థులకు అవసరమైన సహకారం అందించారు. ఈ సాంకేతిక ప్రసంగం ద్వారా విద్యార్థులకు కృత్రిమ మేధస్సు,నూతన ఆవిష్కరణలు,అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలు మరియు పారిశ్రామిక రంగంలోని అవకాశాలపై విలువైన అవగాహన లభించింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సాంకేతిక ఆలోచనా విధానాన్ని,సృజనాత్మకతను మరియు కృత్రిమ మేధస్సు ఆధారిత ఆవిష్కరణలపై ఆసక్తిని పెంపొందించేందుకు దోహదపడింది. భవిష్యత్తును అన్వేషిద్దాం – ఆవిష్కరణలకు సాధికారత కల్పిద్దాం – అవకాశాలను సృష్టిద్దాం అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## టిడిపి రాజంపేట పార్లమెంట్ కార్యాలయ నిర్మాణానికి కార్యాచరణ

**- స్థలాన్ని పరిశీలించిన ఆ పార్టీ ముఖ్యనేతలు**

మదనపల్లె (ప్రజా సీమ) :

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు,రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ సూచనలతో మదనపల్లెలో నిర్మించనున్న రాజంపేట పార్లమెంట్ టీడీపీ కార్యాలయ స్థలాన్ని రాష్ట్ర పార్టీ ప్రతినిధులు ఆతుకూరి మత్తయ్య,కృష్ణ ప్రసాద్ లు పరిశీలించారు. స్థానిక అధికారులతో సంప్రదింపులు జరిపి,ముఖ్య నాయకులతో సమావేశమై కార్యాలయ నిర్మాణ పనులను అతి త్వరలో ప్రారంభించేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్,మదనపల్లె పట్టణ అధ్యక్షులు నాదెళ్ల అరుణ్,మదనపల్లె రూరల్ అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ,రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ మండెం ప్రభాకర్,ఆర్టీసీ ఎంప్లాయిస్ గౌరవ అధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీను),కూటమి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## డ్రగ్స్,గంజాయిల నిర్మూలనకే ఆపరేషన్ వజ్రప్రహార్

**- మదనపల్లె డీఎస్పీ ఎం.బుచ్చిరాజు స్పష్టం**

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కును బిల్లి ఆదేశాల మేరకు మదనపల్లె డీఎస్పీ ఎం.బుచ్చిరాజు నేతృత్వంలో డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా పోలీసులు ఆపరేషన్ వజ్రప్రహార్ చేపట్టారు. కురబలకోట మండలం అంగళ్లు ప్రాంతంలోని మిట్స్ మరియు విశ్వం ఇంజనీరింగ్ కళాశాలల పరిసరాల్లో ఉన్న పీజీ హాస్టళ్లు,అద్దె ఇళ్లలో 105 మంది సిబ్బందితో తెల్ల వారుజామున ముమ్మర తనిఖీలు నిర్వహించారు. డ్రోన్ కెమెరాలతో గగనతల నిఘా ఉంచి,సరైన పత్రాలు లేని 25 ద్విచక్ర వాహనాలు,3 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమానితులకు నిర్వహించిన 53 డ్రగ్స్ పరీక్షలు నెగిటివ్‌గా రాగా,అనంతరం యువత,స్థానికులతో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. సీఐలు ఎస్ఐలు,ఈగల్ టీమ్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# దగా డీఎస్సీపై చింతల ఆధ్వర్యంలో పోరుబాట..

**పీలేరులో మూడు రోజుల రిలే నిరాహార దీక్ష చివరి రోజు హాజరై సంఘీభావం తెలిపిన పెద్దిరెడ్డి, ఆకేపాటి..**

పీలేరు ప్రజాసీమ :

డీఎస్సీ--2025 నియామకాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పీలేరు క్రాస్‌రోడ్‌లో మూడు రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష శనివారం ముగిసింది. ఈ కార్యక్రమాన్ని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా దీక్ష చివరి రోజు మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరై దీక్షకు నిరుద్యోగ అభ్యర్థులకు సంఘీభావం తెలిపారు. అలాగే రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ డీఎస్సీ--2025 నియామకాల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ కోసం ఎంతోకాలంగా సిద్ధమై పరీక్షలు రాసిన నిరుద్యోగ అభ్యర్థులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. నియామక ప్రక్రియపై అభ్యర్థుల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు



తీసుకురావాలని అన్నారు. ఈ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ డీఎస్సీ--2025 అభ్యర్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నిరుద్యోగుల న్యాయం కోసం చేపట్టిన ఈ ఉద్యమానికి అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో చింతల సాయి కృష్ణారెడ్డితో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ అభ్యర్థులు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొని దీక్షకు మద్దతు తెలిపారు. మూడు రోజులుగా కొనసాగిన రిలే నిరాహార దీక్షతో పీలేరు క్రాస్‌రోడ్‌లో నిరుద్యోగుల డిమాండ్లు ప్రధానంగా చర్చనీయాంశంగా మారాయి.

ప్రజాసీమ

# అట్టహాసంగా ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ బాల్ స్టేట్ లెవెల్ సెమినార్ మరియు అంపైర్స్ క్లినిక్ -2026









**హాజరైన ఇండియా,ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ లు**

**100 మందికి పైగా అఫిషియల్ హాజరు**

ఏపీ బ్యూరో(ప్రజా సీమ) శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో అట్టహాసంగా సాఫ్ట్ బాల్ రాష్ట్రస్థాయి సెమినార్ మరియు అఫిషియల్ క్లినిక్ ప్రారంభమైంది. 8 వ తేదీ నుండి 9 తేదీ వరకు రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ సెమినార్ మరియు అంపైర్స్ క్లినిక్ ను క్రిస్టల్ ప్యాలెస్ నందు ప్రారంభించడమైనది. ఈ కార్యక్రమానికి సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఇండియా కార్యదర్శి ప్రవీణ్ అనౌకర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అధ్యక్షులు కూన రవికుమార్ మరియు రాష్ట్ర సాఫ్ట్బాల్ కార్యదర్శి సూర శ్రీనివాసరావు రాష్ట్ర సాఫ్ట్ బాల్ కన్వీనర్ మొజ్జడ వెంకటరమణ ఆధ్వర్యంలో సుమారు 100 మంది ఔత్సాహిక సీనియర్ క్రీడాకారులకు మరియు వ్యాయామ సహాయకులకు సాఫ్ట్బాల్ క్రీడ నందు అంపైర్లుగా శిక్షణ ఇవ్వడం జరిగింది. వీరందరికీ శిక్షణ ఇవ్వడానికి సాఫ్ట్బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి తరపున ముఖేష్ దేశ్ పాండే మరియు జగదీశ్వర్ రెడ్డి వచ్చి యువ అంపైర్లకు చక్కటి శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి అధ్యక్ష కార్యదర్శులు మరియు శ్రీకాకుళం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అడ్వైజర్ సుందర్రావు మాస్టర్ మరియు కార్యదర్శి సాంబమూర్తి , బొడ్డేపల్లి సురేష్ , మెట్ట తిరుపతి రావు, సంపత్రావు సూరిబాబు, పేడాడ బాబురావు, ఆనంద్, కిరణ్, ఢిల్లేశ్వర్ రావ్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గొడ్డలి పార్టీ అరాచకాలకు కాలంతీరి రెండేళ్లు పూర్తయింది.

**రాష్ట్ర కార్యదర్శి శనివారపు.**

సిద్ధవటం,(ప్రజా సీమ)

అయ్యా జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వం డీఎస్సీ సక్రమంగా నిర్వహించింది లేనిది నీకు తెలుసు ప్రజలకు తెలుసు డిఎస్సీ అంటేనే చంద్రబాబు నాయుడు గుర్తొస్తారని రాష్ట్ర టిడిపి కార్యదర్శి మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు అంటేనే డీఎస్సీ అని మెగా డీఎస్సీ 2025లోనే ఉపాధ్యాయులు అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించని వారు ఇప్పుడు మెగా డీఎస్సీ పై విమర్శలు కురిపిస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు.డీఎస్సీ పేరిట ప్రజలను రెచ్చగొట్టడం డీఎస్సీని అడ్డు పెట్టుకొని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ని రాజీనామా చేయమంటే కర్రు కాల్చి ప్రజలు వాత పెడతారు. గత ఎన్నికల్లో 11సీట్లు అన్నా వచ్చాయి ఇదే విధంగా జనాన్ని రెచ్చగొడితే ఆ సీట్లు కూడారావు మంచి చేసి ప్రజల మెప్పు పొందండి అంతేకానీ రెచ్చగొట్టి ఆ మంటలో చలి కాచుకోకండి ఆ మంటలు మిమ్మల్ని వచ్చే ఎన్నికల్లో దహించి వేస్తుంది. మంత్రి నారా లోకేష్ పై ఇలాంటి విమర్శలు చేయడం ఏమాత్రం తగదని ఆయన చెప్పారు.యువత కుటుంబాన్ని సైతం పక్కన పెట్టి ఎంతగానో కష్టపడి పరీక్షలు రాసి ఉత్తీర్ణులయి ఉద్యోగం వచ్చే టైంలో నువ్వు ఇలా ప్రజలను రెచ్చగొట్టడం తగదన్నారు.ఇలాంటి తప్పుడు ఆరోపణలు తప్పుడు ప్రచారాలు చేసినందువల్లే ప్రజలు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పడం జరిగింది మళ్లీ అదే రిపీట్ అయితే ప్రజలే మీకు గుణపాఠం నేర్పిస్తారు అని రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి అన్నారు. మొదట మీ ఇంటిలో మీ చెల్లి సునీతమ్మకు షర్మిలమ్మకు న్యాయం చేసి తర్వాత ప్రజలకు న్యాయం చేయడం గురించి మాట్లాడాలి అన్నారు.



## సంక్షేమ పథకాల అమలులో ఏపీ దేశానికే ఆదర్శం

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ వెల్లడి**

**- 20వ వార్డులో ఉత్సాహంగా ఇంటింటికీ తెలుగుదేశం**

మదనపల్లె (ప్రజా సీమ) :

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో మదనపల్లె పట్టణంలోని 20వ వార్డులో శనివారం 13వ రోజు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు.ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,ప్రజలకు అందుతున్న ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల సానుకూలంగా స్పందిస్తూ,అభివృద్ధి కార్యక్రమాలపై తమ అభిప్రాయాలను నాయకులతో పంచుకున్నారు.ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సేవలు,సంక్షేమ పథకాల సమాచారం చేరేలా పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సెక్రటరీలు కృష్ణమూర్తి,శ్రీనివాసులు,సంఘం రమేష్,ఉపాధ్యక్షుడు రెడ్డి విజయ్,జనరల్ సెక్రటరీ కార్తిక్,బూత్ ఇన్‌చార్జిలు పవన్,శంకర్,బీజేపీ నాయకుడు సురేష్‌తోపాటు కూటమి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## జనసేన గొల్లప్రోలు మండల అధ్యక్షులు -జ్యోతుల శ్రీనివాస్ సేవా తపన

**పిఠాపురంలో డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం -- 209వ వారంలోకి**

పిఠాపురం (ప్రజా సీమ )

“ఒక్కరి ఆకలి తీర్చిన ప్రతి చేయి... భగవంతుని ఆశీస్సులు అందుకునే చేయి.”
మహాదాత శ్రీమతి డొక్కా సీతమ్మ గారి అపూర్వ సేవా స్ఫూర్తిని స్మరిస్తూ, జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ “ప్రజల కోసం -- సమాజం కోసం” అనే మహోన్నత ఆశయాలను కార్యరూపంలోకి తీసుకువస్తూ, డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం నేడు విజయవంతంగా 209వ వారంలోకి అడుగుపెట్టింది.
ప్రతి శనివారం పిఠాపురం పశువుల సంత ప్రాంగణంలో, ఆకలితో ఉన్న ప్రతి ఒక్కరికీ కులం, మతం, ప్రాంతం అనే భేదం లేకుండా ప్రేమతో, ఆప్యాయతతో అన్నదానం చేయడం ఈ సేవా కార్యక్రమం ప్రత్యేకత.ఈ మహోన్నత సేవా యజ్ఞాన్ని జనసేన పార్టీ గొల్లప్రోలు మండల అధ్యక్షులు మరియు సాయి ప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ జ్యోతుల శ్రీనివాస్ అంకితభావంతో, సేవా తపనతో నిరంతరం నిర్వహిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.
ఆకలి ముందు అందరూ సమానమే...
అన్నదానం ముందు అన్ని భేదాలు చిన్నవే...
సేవ చేయడమే నిజమైన నాయకత్వం...
ప్రజల చిరునవ్వే జనసేన విజయానికి చిరునామా




## చేనేత సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: జిల్లా కలెక్టర్ హరేంధీర ప్రసాద్


**ఉప్పాడ చేనేత సొసైటీని సందర్శించిన కాకినాడ కలెక్టర్**

**.రూ.10 కోట్లతో క్లస్టర్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం.**

**నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీతో చేనేత రంగం ఒప్పందం.**

పిఠాపురం (ప్రజా సీమ )

.కాకినాడ జిల్లాలో చేనేత రంగాన్ని ఆధునీకరించి, నేత కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని జిల్లా కలెక్టర్ హరీందర ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ చేనేత సొసైటీని సందర్శించిన ఆయన, క్షేత్రస్థాయిలో మగ్గాలను, చీరల తయారీని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత రంగ సమగ్ర అభివృద్ధి కోసం రూ.10 కోట్ల అంచనా వ్యయంతో క్లస్టర్ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని, గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఉప్పాడ, కంచి, పొందూరు వస్త్ర శైలులను ప్రపంచవ్యాప్తంగా ప్రమోట్ చేయడానికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీతో ఒప్పందం చేసుకోనున్నామని,తద్వారా మార్కెట్ ట్రెండ్స్‌కు తగ్గట్లుగా నైపుణ్యాలు పెంపొందిస్తామని తెలిపారు .ఈ పర్యటనలో చేనేత, జౌళి శాఖ అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులు మరియు చేనేత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఆర్ఆర్ బీ హెచ్ఆర్ జూనియర్ కళాశాలలో లెక్చరర్ డాక్టర్ శారదకు ఘన సన్మానం

**నూతన ఇంగ్లీష్ అధ్యాపకురాలు సరితకు ఆత్మీయ స్వాగతం**

పిఠాపురం:(ప్రజా సీమ )

స్థానిక ఆర్ఆర్ బీ హెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రమోషన్‌పై డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర (జువాలజీ) లెక్చరర్‌గా బదిలీ పొందిన డాక్టర్ కె. శారద కి శనివారం కళాశాల ప్రిన్సిపల్ శ్రీ డి.ఆర్.కె. రెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మాన సభ నిర్వహించారు. అదేవిధంగా, ప్రమోషన్ బదిలీపై కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకురాలిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి సరిత కు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీ డి.ఆర్.కె. రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ కె. శారద కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యా ప్రగతికి, క్రమశిక్షణకు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆమె పదోన్నతి సాధించడం కళాశాలకు గర్వకారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే నూతనంగా చేరిన ఇంగ్లీష్ లెక్చరర్ శ్రీమతి సరిత విద్యార్థుల విద్యా వికాసానికి విశేషంగా కృషి చేయాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ శారద సుదీర్ఘ విద్యా ప్రస్థానాన్ని స్మరించుకుంటూ ఆమెను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ శ్రీ సిహెచ్ వి రమణ, కళాశాల ఏజీఎంసీ శ్రీ హుస్సేన్ మొహిద్దీన్, అధ్యాపకులు శ్రీ ఓ. లక్ష్మీనారాయణ, శ్రీ రామకృష్ణ, శ్రీ నాగేశ్వర్ రెడ్డి, శ్రీమతి అనిలా, శ్రీ డి. కాశీ విశ్వనాథం, శ్రీమతి మాధవి, శ్రీ చిన్నబ్బాయి, శ్రీ రాంబాబు, శ్రీ డేనియల్, శ్రీమతి అరుణ, శ్రీమతి లలిత మేరీ, ఆఫీస్ ఇంచార్జ్ శ్రీ పల్లా సురేష్ కుమార్ మరియు ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని డాక్టర్ శారదకు శుభాకాంక్షలు తెలుపుతూ, శ్రీమతి సరితకు హృదయపూర్వక స్వాగతం పలికారు.



# షేక్ ఇర్ఫాన్ ని ప్రశంసించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి

మదనపల్లె (ప్రజా సీమ)

: డీఎస్సీలో జరిగిన అవకతవకలపై వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో మదనపల్లెలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్ ఇర్ఫాన్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి ప్రశంసలు అందుకున్నారు.మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి,ఎమ్మెల్యేలు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి,పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డిలు సంఘీభావం తెలిపారు.కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై వైసిపీ విద్యార్థి,యువజన విభాగాల పోరాటాలు స్ఫూర్తిదాయకమన్నారు.నేరుగా ఎస్.కే ఇర్ఫాన్ దగ్గరికి మాజీ మంత్రి వెళ్లి ఆప్యాయంగా పలకరించారు.యువజన విభాగం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.నిస్సార్ అహ్మదుతో కలిసి చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను ఆయనకు వివరించగా ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఇర్ఫాన్ మాట్లాడుతూ మాజీ మంత్రి పెద్దిరెడ్డి తనకు రాజకీయాలలో స్ఫూర్తి అన్నారు.ఆయన సూచనలు,సలహాలు మేరకు నడుచుకుని యువజన విభాగం బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు.



## రామాయణ తొలుత విదేశాల్లో విడుదల

రామాయణం ఇతిహాసం ఆధారంగా తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణ' ప్రపంచవ్యాప్త విడుదలపై నిర్మాత నమిత్ మల్హోత్రా కీలక ప్రకటన చేశారు. ఈ సినిమాను అంతర్జాతీయ మార్కెట్‌లో ముందుగా.. ఆ తర్వాత భారత్‌లో విడుదల చేసేలా వినూత్న వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు వెల్లడించారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాతో ఆయన మాట్లాడారు. నవంబర్ 6న విదేశాల్లో 'రామాయణ' విడుదల చేస్తున్నాం. విదేశీ మార్కెట్లలో సినిమాల విడుదల సాధారణంగా శుక్రవారం నుంచే ప్రారంభమవుతుంది. ఇండియాలో మాత్రం దీపావళి నవంబర్ 8 రోజే విడుదల చేస్తాం అని చెప్పారు. దిగ్గజ దర్శకుడు నితీశ్ తివారీ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ భారీ బడ్జెట్ దృశ్యకావ్యంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణాసురుడిగా యష్, హనుమంతుడిగా సన్నీ దేవోల్, లక్ష్మణుడిగా రవి దూబే నటిస్తున్నారు. ఆస్కార్ విజేతలు ఏ.ఆర్. రెహమాన్, హన్స్ జిమ్మర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇండియాలో ధర్మ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తుండగా, ఓవర్సీస్ హక్కులను సోనీ పిక్చర్స్ దక్కించుకుంది. సంగీత హక్కులను టీ-సిరీస్ రూ. 75 కోట్లకు సొంతం చేసుకున్నట్లు సమాచారం.



## కొరియన్ కనకరాజుతో హిట్ కొట్టిన వరుణ్ తేజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌కు గత కొంతకాలంగా హిట్ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కొరియన్ కనకరాజు' వరుణ్ తేజ్‌కు భారీ ఊరటనిచ్చేలా బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ హారర్ కామెడీ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితిక నాయక్ హీరోయిన్‌గా నటించింది. సత్య కీలక పాత్రలో కనిపించారు. విడుదలకు ముందు నుంచే మంచి బజ్‌ను సొంతం చేసుకుంది. తాజా సమాచారం ప్రకారం 'కొరియన్ కనకరాజు' ప్రీమియర్స్, తొలి రోజు కలిపి రూ.10.2 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. హారర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కిన సినిమాకు ఇది మంచి ఓపెనింగ్‌గా చెప్పొచ్చు. అంతేకాదు.. వరుణ్ తేజ్ కెరీర్‌లో ఇదే బిగ్గెస్ట్ ఓపెనర్గా నిలిచినట్లు మేకర్స్ వెల్లడించారు. గతంలో వరుణ్ తేజ్‌కు అత్యధిక ఓపెనింగ్ అందించిన 'గద్దలకొండ గణేష్' సినిమాను 'కొరియన్ కనకరాజు' అధిగమించింది. దీంతో చాలా కాలం తర్వాత వరుణ్ తేజ్ అభిమానుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.దేశీయ మార్కెట్‌తో పాటు ఓవర్సీస్‌లోనూ సినిమా మంచి ఆరంభాన్ని అందుకుంది. ముఖ్యంగా అమెరికాలో ఇప్పటివరకు 1.75 లక్షల డాలర్ల గ్రాస్ సాధించినట్లు సమాచారం. సినిమా థియేట్రికల్ రైట్స్‌కు అనుగుణంగా చూస్తే ఇదే ట్రెండ్‌ను కొనసాగిస్తే బ్రేక్ ఈవెన్ దిశగా వెళ్లే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. విడుదలకు ముందే అడ్వాన్స్ బుకింగ్స్‌లో కూడా 'కొరియన్ కనకరాజు' మంచి జోరు చూపించింది. బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ యాప్‌లలో



# 12న ఇరుముడి ట్రైలర్ విడుదలకు సన్నాహాలు

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి' ట్రైలర్‌ను ఆగస్టు 12న విడుదల చేయనున్నారు. భీమవరంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఈ ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. 'నిన్ను కోరి', 'టక్ జగదీష్' వంటి చిత్రాలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది.ఇప్పటివరకు సినిమాకు సంబంధించి విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, ఇతర ప్రచార చిత్రాలు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్‌ను అందుకున్నాయి. ముఖ్యంగా కుటుంబ కథాంశానికి భక్తి అంశాలను జోడించి సినిమాను రూపొందిస్తున్నట్లు తెలుస్తుండటంతో 'ఇరుముడి'పై అంచనాలు మరింత పెరిగాయి. ట్రైలర్ విడుదల కార్యక్రమానికి చిత్ర బృందంతో పాటు అభిమానులు, సినీ ప్రేక్షకులు భారీగా హాజరయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే 'ఇరుముడి' నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై పాజిటివ్ వైబ్స్‌ను తీసుకొచ్చింది. దీంతో ట్రైలర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కుటుంబ భావోద్వేగాలు, భక్తి అంశాలతో పాటు రవితేజకు సంబంధించిన మాస్ ఎలివేషన్స్‌ను ట్రైలర్‌లో ఎలా చూపించారనేది ఆసక్తికరంగా మారింది. ట్రైలర్ కూడా ప్రేక్షకులను మెప్పిస్తే సినిమా విడుదలకు ముందే హైప్ మరింత పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా రవితేజను శివ నిర్వాణ ఏ తరహా పాత్రలో చూపించారనే విషయం ట్రైలర్ ద్వారా స్పష్టత వచ్చే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తున్నారు. రవితేజ కుమార్తె పాత్రలో బేబీ నక్షత్ర కనిపించనుంది. కుటుంబ బంధాలు, భావోద్వేగాలకు ప్రాధాన్యత ఉన్న కథలో ఈ తండ్రీకూతుళ్ల బంధం కీలకంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. మాస్ మహారాజా ఇమేజ్‌కు భిన్నంగా కుటుంబ భావోద్వేగాలను, భక్తి అంశాలను కలగలిపి శివ నిర్వాణ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. దీంతో 'ఇరుముడి' రవితేజ కెరీర్‌లో మరో విభిన్నమైన సినిమాగా నిలుస్తుందా అన్న ఆసక్తి
నెలకొంది. కాగా 'ఇరుముడి' ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.




# త్రివిక్రమ్‌తో మా బంధం బలమైనది

## సూర్యదేవర నాగవంశీ వెల్లడి

ఒక బ్యానర్‌లో పనిచేసే వ్యక్తుల మధ్య మంచి అనుబంధం ఏర్పడితే.. అదే బంధం కొనసాగుతుందని, దానికి ప్రత్యేకమైన అగ్రిమెంట్లు అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నాగవంశీ.. నిర్మాతల కాంపౌండ్స్, దర్శకుడు త్రివిక్రమ్‌తో తమ కుటుంబానికి ఉన్న అనుబంధం గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో వారి కుటుంబానికి ఉన్న అనుబంధం గురించి నాగవంశీ మాట్లాడుతూ.. తన బాబాయి (చిన్నబాబు) ఇండస్ట్రీలోకి రావాలని అనుకున్న సమయంలో తొలి సినిమాను త్రివిక్రమ్ దర్శకత్వంలోనే చేయాలని కోరుకున్నారని తెలిపారు. త్రివిక్రమ్ పనితీరు, సినిమాలపై ఆయనకు ఉన్న అభిమానం కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఆ సమయంలో 'జులాయి' సినిమా ప్రారంభమైనప్పటి నుంచి త్రివిక్రమ్‌తో తమ అనుబంధం మరింత బలపడిందని నాగవంశీ పేర్కొన్నారు. 'హారిక అండ్ హాసిని క్రియేషన్స్' అనే బ్యానర్ పేరును కూడా త్రివిక్రమే సూచించారని, ఆ బ్యానర్ లోగోను సైతం ఆయనే డిజైన్ చేశారని వెల్లడించారు. 'అప్పటి నుంచి ఇప్పటివరకు త్రివిక్రమ్ బయట బ్యానర్‌లో సినిమా చేయలేదు. దీనికి ఎలాంటి అగ్రిమెంట్లు లేవు. మా మధ్య ఉన్న రిలేషన్‌షిప్ అలాంటిది. ఒక ఫ్యామిలీలా అయిపోయాం' అని నాగవంశీ చెప్పుకొచ్చారు.త్రివిక్రమ్ తమ బ్యానర్‌తోనే వరుసగా సినిమాలు చేస్తూ ప్రయాణం కొనసాగిస్తున్న నేపథ్యంలో.. తమ వైపు నుంచి కూడా ఆయనకు ఎక్స్‌క్లూజివిటీ ఇవ్వడం సహజమేనని నాగవంశీ అన్నారు. 'హారిక అండ్ హాసిని క్రియేషన్స్' బ్యానర్‌ను ప్రధానంగా త్రివిక్రమ్ సినిమాల కోసం కొనసాగిస్తున్నట్లు వివరించారు. అయితే త్రివిక్రమ్‌కు ఆ బ్యానర్‌లో వాటా ఉందనే ప్రచారంపై కూడా నాగవంశీ క్లారిటీ ఇచ్చారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్‌లో త్రివిక్రమ్‌కు ఎలాంటి షేర్ లేదని, ఆయనకు రెమ్యునరేషన్ మాత్రమే






## 1 బిలియన్ కలెక్షన్ల క్లబ్‌లో చేరిన ది ఒడిస్సీ

హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన తాజా విజువల్ వండర్ 'ది ఒడిస్సీ' బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. థియేటర్లలో విడుదలైన మూడు వారాల్లోనే ఈ ఫాంటసీ యాక్షన్ డ్రామా ప్రపంచవ్యాప్తంగా 1 బిలియన్ కలెక్షన్ల క్లబ్‌లో (దాదాపు రూ.9,500 కోట్లకు పైగా) అడుగుపెట్టింది క్రిస్టోఫర్ నోలన్ కెరీర్‌లో 1 బిలియన్ మార్కును అందుకున్న మూడో చిత్రంగా 'ది ఒడిస్సీ' నిలిచింది. అంతకుముందు ఆయన దర్శకత్వం వహించిన 'ది డార్క్ నైట్' (1.008 బిలియన్), 'ది డార్క్ నైట్ రైజెస్' (1.08 బిలియన్) ఈ ఘనత సాధించాయి. గతేడాది వచ్చిన 'ఓపెన్‌హైమర్' ఈ మార్కుకు కాస్త దూరంలో ఆగిపోయింది. కాగా, ఈ వీకెండ్ ముగిసేసరికి 'ది ఒడిస్సీ' నోలన్ కెరీర్‌లోనే అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా నిలవడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒక్క ఐమాక్స్ స్క్రీన్ల నుంచే ఏకంగా 257 మిలియన్ డాలర్ల వసూళ్లు (దాదాపు రూ.2,445 కోట్లు) రావడం విశేషం. త్వరలోనే ఐమాక్స్ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగానూ ఇది నిలవనుంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మార్కెట్ అయిన చైనాలో ఈ సినిమా విడుదల కావాల్సి ఉంది. చైనా వ్యాప్తంగా దాదాపు 800 ఐమాక్స్ స్క్రీన్లతో పాటు వేలాది సాధారణ స్క్రీన్లలో అత్యంత భారీ స్థాయిలో విడుదల చేయడానికి మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. దీంతో ఈ సినిమా మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయంగా కనిపిస్తోంది.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma